నవతెలంగాణ
1
హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 24 మార్చి 2023



నేను రైతు బిడ్డనే.. ఆ బాధ నాకు తెలుసు : సీఎం కేసీఆర్

నవతెలంగాణ-పెద్దవంగర

నేను రైతు బిడ్డనే, ఆ బాధ నాకు తెలుసు, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ధైర్యం చెప్పారు. మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలంలోని పోచారం, రెడ్డికుంట తండా, సర్పంచ్ తండాలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్య టించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి, మామిడి పంటలను ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం బాధిత రైతులు జాటోత్ చిన్న సోమ్లు, జాటోత్ సోమన్న, జాటోత్ నెహ్రూతో మాట్లాడి వారి బాధలు తెలు సుకున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ... వడగండ్ల వానతో రాష్ట్రవ్యాప్తంగా పంటనష్టం జరిగిందని అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా 24 గంటల కరెంటుతో పాటుగా, రైతు బంధు, రైతు భీమా వంటి సౌకర్యాలు కల్పిస్తూ, వ్యవసాయ రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తున్నమన్నారు. స్వరాష్ట్రం కోసం ఏ స్థాయిలో ఉద్యమం చేశామో, అదే స్థాయిలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మరో ఉద్యమం చేయాలన్నారు.



పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించారు.

గతంలో నష్టపోయిన రైతులకు 3 వేల రూ పాయలే చెల్లించేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని పేర్కొ న్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, మీ ధైర్యమే నాకు ధైర్యమన్నారు. అన్న దాతకు భరోసా కల్పించడానికే వచ్చాన న్నారు. తాను, మంత్రులు నిరంజన్ రెడ్డి, దయాకర్‌రావు కూడా వ్యవ సాయం చేస్తున్నామని, వ్యవసాయం లో రాష్ట్రంను ముందుకు తీసుకెళ్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రైతులు 56లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తు న్నారని, 80 లక్షల ఎకరాల పంట సాగుకు సాగునీరు అందిస్తు న్నామని చెప్పారు. కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. దీనికోసం జిల్లాల కలెక్టర్లు కౌలు రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీడీపీకి వ్యవసాయంతో లాభం జరుగుతుందన్నారు. మునుపటిలా కాకుండా వెంటనే రైతులకు ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, వ్యవసాయశాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, అడిషన్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఏఎస్పీ చెన్నయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఆర్డీవో రమేష్, డీఎస్పీ రఘు, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జడ్పిటిసి సభ్యులు శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సోమ నరసింహారెడ్డి, మండల ముఖ్య నాయకులు శ్రీరామ్ సంజయ్ కుమార్, సర్పంచులు బానోత్ జగ్గా నాయక్, కేతిరెడ్డి దీపిక, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, బొమ్మరబోయిన రాజు, పలు శాఖల ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాల్లో ముందుకెళ్లాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ - ములుగు



భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాల్లో ముందు కెళ్లాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారత ఉద్యమ కెరటం భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి భగత్సింగ్ అని అన్నారు. 23 సంవత్సరాలకే ఉరి కంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తితో నేటి యువత విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జాగటి రవితేజ, కోయిల శివ కేశవ్, మందపల్లి స్వామి, వావి లాల సుమంత్, కోయిల బాలు తదితరులు పాల్గొన్నారు.

మీరు ధైర్యంగా ఉంటేనే నేను ధైర్యంగా ఉంటా..

- ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం త్వరలోనే పంపిణీ
- కౌలు రైతులకు సాయం : సీఎం కేసీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'మీరు ధైర్యంగా వుంటేనే నేను ధైర్యంగా వుంటానని.. మీకు ధైర్యం చెప్పడానికే వచ్చానని రైతులతో సీఎం కేసీఆర్ ముచ్చటించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇవ్వాలని ఆదేశాలిచ్చినట్లు ఆయన చెప్పారు. గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం కేసీఆర్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం అడవిరంగాపురంలో వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మధ్యాహ్నం 2.40 గంటలకు ఇక్కడకు చేరుకొని బాధిత రైతులతో ఆయన రెండు ప్రాంతాల్లో ముచ్చటించారు. అనంతరం హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన పంట నష్టాల తాలూకు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. నష్టపోయిన పంటల వివరాలతోపాటు, దెబ్బతిన్న ఉత్పత్తులను అధికారులు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. పంట నష్టానికి ఎకరాకు రూ.3 వేలే ఇచ్చేదని, ఈ నష్టం చూశాక రూ.10 వేలు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీంతో రైతులు హర్షధ్వానాలు చేశారు. ఈ ప్రకటన హైద్రాబాద్ నుండే చేయొచ్చని కాని స్వయంగా పంట నష్టాన్ని చూసి మిమ్మల్ని ఓదార్చాలనుకున్నానన్నారు. రైతులతో మాట్లాడాలని భావించి ఇక్కడికి వచ్చానన్నారు. నాతోపాటు మంత్రులు నిరంజన్‌రెడ్డి, దయాకర్‌రావులు కూడా వ్యవసాయం చేస్తున్నారని, స్వయంగా మేమంతా రైతులం కాబట్టే వ్యవసాయం కిందకు పోనీయొద్దని, వ్యవసాయాభివృద్ధి జరగాలని మనమంతా ముందుకే సాగాలన్నారు. మునుపటిలెక్క ఆరు నెలలకు, దొంగలు పడ్డంక కుక్కలు మొరిగినట్టు కాకుండా తొందరగానే మీ నష్టపరిహారం పంపిస్తానన్నారు. కౌలుకు తీసుకున్న రైతులను కూడా ఆదుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం తప్పకుండా మీకు అండగా వుంటుందన్నారు. రైతులే దయతలచి వారిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు రైతులను, కౌలు రైతులను పిలిచి మాట్లాడుతారన్నారు. రైతులు పొందే పరిహారంలోనే ఎంతో కొంత కౌలు రైతులకు కూడా అందేవిధంగా చూస్తూ బాగుంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులను ఆదుకుంటున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని, నిరాశ పడొద్దన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుండి పాకాల చెరువు నింపేంత వరకు మీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నా ప్రాణం తీసిండని, ఇప్పుడు పాకాల కింద 3 వేల ఎకరాల తైబందిని చేసుకొని ముందుకు పోతున్నామని, ఇదే దిశలో ముందుకు సాగాలన్నారు. నీళ్లు, కరెంటున్నా, ప్రకృతి వైపరిత్యాలతో ఈ నష్టం వాటిల్లిందన్నారు.

కౌలు రైతులను ప్రస్తావించిన సీఎం

సీఎం కేసీఆర్ తన పర్యటనలో మొదటిసారి కౌలు రైతుల గురించి ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా నష్టపరిహారానికి సంబంధించిన ప్రకటన హైద్రాబాద్ నుండైనా చేయొచ్చని, కాని పంట నష్టాలను కళ్లారా చూసి మీకు ధైర్యం చెప్పడానికే వచ్చానని సీఎం చెప్పడం రైతుల్లో నమ్మకాన్ని కలిగించింది. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం రెడ్డికుంటతండా, పోచారం, వడ్డేకొత్తపల్లి, బొమ్మకల్ గ్రామాలతోపాటు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గం దుగ్గొండి మండలం అడవి రంగాపురంలో వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలను సీఎం స్వయంగా చూసి రైతులను ఓదార్చారు. అడవి రంగాపురం గ్రామం మండలంలోనే అత్యధికంగా పంటలు దెబ్బతిన్న గ్రామం కావడంతో ఈ గ్రామంలో సీఎం పర్యటించి బాధిత రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా భూంపల్లి రజినీకర్‌రెడ్డిని ధైర్యంగా వుండాలని, ఇలాంటి కష్టసమయంలోనే ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 24 గంటల కరెంటు తెచ్చుకున్నం, సాగునీరు తెచ్చుకున్నం, వ్యవసాయంలో అభివృద్ధి సాధించినం, ప్రకృతి వైపరిత్యాలతోనే ఇప్పుడు పంటలు దెబ్బతిన్నయన్నారు. మీరు ధైర్యంగా వుంటేనే నేను ధైర్యంగా వుంటానన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులకు చెప్పిన.. ఆందోళన పడొద్దని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఛీఫ్ సెక్రటరీ శాంతికుమారి, ఓఎస్డీ స్మితా సబర్వాల్, రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, మహబూబాబాద్ ఎంపి బానోతు కవిత, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, డాక్టర్ టి. రాజయ్య, అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.







అడవి రంగాపురంలో అధిక నష్టాలు

వడగండ్ల వానలతో దుగ్గొండి మండలంలోని అడవి రంగాపురంలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామంలో వరి 160 మంది రైతులకు చెందిన 209 ఎకరాలు, మొక్కజొన్న 729 మందికి చెందిన 984 ఎకరాలు, 16 మంది రైతులకు చెందిన మిర్చి, 25 మందికి చెందిన 20 ఎకరాల్లో కాయగూరలు దెబ్బతి న్నాయి. మొత్తంగా ఈ గ్రామంలో 930 మంది రైతులు 1,238 ఎకరాల పంటలు దెబ్బతినడం గమనార్హం. దుగ్గొండి మండలంలో మొత్తంగా ఈ రాళ్లవానతో 6,820 మంది రైతులకు చెందిన 9,620 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. వరి 680, మొక్కజొన్న 8,800, మిర్చి 120, కాయగూరలు 20 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. భారీ పంట నష్టం జరగడం వల్లే సీఎం కేసీఆర్ పర్యటన అడవి రంగాపురంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది.

కౌలు రైతుల్లో హర్షం..

ప్రప్రథమంతో సీఎం కేసీఆర్ కౌలు రైతులకు సాయం చేయాలని వ్యాఖ్యానించడం పట్ల కౌలు రైతుల్లో హర్షం వ్యక్తమవుతుంది. బాధిత రైతులతో ముచ్చటించే క్రమంలోనూ కౌలు రైతులు గ్రామంలో ఎంతమంది వుంటారు ? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్‌లకు కౌలు రైతులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నష్టపరిహారంలో కౌలు రైతులకు ఎలా చెల్లించాలో, ఎలా చెల్లించవచ్చో..చర్చించాలని సూచించినట్లు సమాచారం.

డీజేలకు అనుమతి లేదు : ఎస్సై కృష్ణ ప్రసాద్

నవతెలంగాణ-చిట్యాల



డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్సై కృష్ణ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెండ్లి భరత్‌లలో ఫంక్షన్లలో డీజేలకు అనుమతి లేదని అన్నారు. అధికారుల ఆదేశాలు ధిక్కరించి ఎవరైనా డీజేలు పెడితే సంబంధిత ట్రాలీ, గూడ్స్ వాహనం సీజ్ చేస్తామని అన్నారు. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



పరిహారం వెంటనే చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యం, వడగళ్ల వానలతో నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 16-20వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలతో లక్షల రూపాయాల్లో పంట నష్టం జరిగిందన్నారు. మామిడి తోటలు, వరి, మిర్చి, పలు పంటలు వందల ఎకరాల్లో దెబ్బతిన్నాయన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. 15వ ఫైనాన్షి కమిషన్ కింద కేటాయించిన రూ.629 కోట్లు 2022-23కూడా విడుదల చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద 2023 మార్చి 14న రూ.1816 కోట్లు విడుదల చేసిందని అన్నారు. కానీ, అందులో తెలంగాణకు రూపాయి కూడా సహాయం చేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులతో సర్వే చేసి ఆహార ధాన్యాలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పొదిలి చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి గోవిందరావుపేట మండల అధ్యక్షులు గుండు రామస్వామి, మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూరు టీజీబీ బ్యాంకు దోపిడీకి యత్నం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు దోపిడీకి దుండగులు విఫలయత్నం చేశారు. బుధవారం ఉగాది పండగ కావడంతో బ్యాంక్‌కి హాలిడే ఉంది. ఇదే అదునుగా భావించిన దుండగులు పక్కా ప్రణాళికతో బ్యాంకు దోపిడీ కి పాల్పడటానికి ప్రయత్నం చేశారు.మంగళవారం రాత్రి కొయ్యూరు పరిధి ఒక వెల్డింగ్ షాప్‌లో గ్యాస్ సిలిండర్‌లను దొంగలించారు. కాగా వెల్డింగ్ షాప్ యజమాని కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మంగళవారం రాత్రి దుండగులు ఎత్తుకెళ్లిన గ్యాస్ సిలిండర్లతో బుధవారం అర్ధరాత్రి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సైడ్ గేటును గ్యాస్ కట్టర్ తో కత్తిరించారు. బ్యాంకులోని కిటికీలను వెల్డింగ్ కట్టడితో కత్తిరించే ప్రయత్నం చేశారు. ఇదంతా సీసీ కెమెరాల్లో రికార్డు కాకుండా ముందుగానే లైట్లను ధ్వంసం చేశారు. గురువారం ఉదయం బ్యాంక్ తెరవడానికి వచ్చిన మేనేజర్ అవినాష్ బ్యాంకు దోపిడీ యత్నం జరిగినట్లుగా గుర్తించి వెంటనే కొయ్యూరు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి కాటారం సీఐ రంజిత్‌రావు చేరుకుని బ్యాంకు సీసీ కెమెరాలను పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూటీమ్స్ ద్వారా విస్తృతంగా పరిశీలించారు. బ్యాంకులో ఎలాంటి నగదు, డాక్యుమెంట్లు ముట్టనట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

ఏప్రిల్ 5న 'చలో ఢిల్లీ' జయప్రదం చేయాలి

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు జి నాగయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐఏడబ్ల్యు, సీఐటీయూ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో సంఘం జిల్లా జిల్లా విస్తృతస్థాయి సమావేశం గ్యానం వాసు అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగయ్య హాజరై మాట్లాడుతూ గడిచిన 8 సంవత్సరాల నుండి బీజేపీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చిందన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడతోందన్నారు. గ్రామీణ ఉపాధి చట్టానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఉపాధి హామీకి నిధులు కేటాయించాలని పోరాటాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. రైతు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి ఇబ్బంది పెట్టే పనిలో ఉంటే ఆ చట్టాలు తీసివేయాలని పోరాటాలు నిర్వహిస్తే చట్టాలను వెనక్కి తీసుకుందని అన్నారు. లేబర్ కోడ్ బిల్లుతో కార్మిక చట్టాలను తుంగలో తొక్కేందుకు కుట్ర పన్నుతోందన్నారు. పని గంటలు పెంచుతూ పని భారాన్ని కార్మికుల మీద వేస్తుందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని అన్నారు. వ్యవసాయ కూలీలకు రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా బీజేపీ పాలన సాగిస్తోందన్నారు. కులమతాల పేరిట ప్రజల్లో చిచ్చు పెడుతోందని అన్నారు. ఏప్రిల్ 5న 10 లక్షల మందితో ఢిల్లీ కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నామని, అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షులు పోద్దిల చిట్టిబాబు , అంబాల పోషాలు, జాగటి చిన్న, పసిక రాంబాబు, నాయకులు కోటయ్య హర్షవర్ధన్, మహేందర్, రాజేశ్వరి, పాయం శారద, సీతారామరాజు, ఇతరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సాంకేతిక అదనపు నైపుణ్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జంగేడు స్కూల్ పరిధి కంప్యూటర్ లేకుండా కోడింగ్ అంశంపై విద్యార్థులకు అందించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సిఎస్ఆర్ కింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, దిశా ఫౌండేషన్ వంటి ఎన్జీవోల సహకారంతో పలు కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు కంప్యూటర్ లేకుండా కోడింగ్ అంశంలో పరిజ్ఞానం అందించేందుకు ఇంటెల్, నెక్స్ట్ స్కిల్స్ 360,యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాలోని 13 ప్రభుత్వ పాఠశాల పరిధి 2వేలమంది విద్యార్థులకు కోడింగ్ అంశంపై శిక్షణ అందించామని అన్నారు. గత సంవత్సరం జిల్లాలో 4 పాఠశాలల్లో కోడింగ్ అంశం పై శిక్షణ అందించామని, ప్రస్తుతం 13 ప్రభుత్వ పాఠశాలలో మార్చి 4 నుంచి మార్చి 21 వరకు ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా 80 నిమిషాల పాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చినట్టు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు. శిక్షణ అందించేందుకు ముందుకు వచ్చిన సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ వల్ల కలిగిన ప్రయోజనాల పై డాక్యుమెంటరీ తయారు చేయాలని కోరారు. భవిష్యత్తులో మిగిలిన పాఠశాలల్లో సైతం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందించాలని, దానికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. నెక్స్ట్ స్కిల్స్ 360 కో ఫౌండర్ సౌజన్య మాట్లాడుతూ శిక్షణకు అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరిన వెంటనే స్పందించి ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక ప్రపంచంలో కోడింగ్ కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. జిల్లాలోని విద్యార్థులు అంతా 68690 ప్రోగ్రాం కోడింగ్ పాయింట్లు సాధించారని తెలిపారు. అనంతరం కలెక్టర్ కోడింగ్ ప్రోగ్రాంలను స్వయంగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కోడింగ్ ప్రదర్శించిన విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నెక్స్ట్ స్కిల్స్ 360 సంస్థ ప్రతినిధి సౌజన్య, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సీనియర్ మేనేజర్ నేహా, సంస్థ ప్రతినిధి ముంతాజ్, డి.ఈ.ఓ,రామ్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడిన యువకులు

- వివరాలు వెల్లడించిన ఎస్సై ప్రశాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలో వాహనాల తనిఖీల్లో గంజాయితో ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని బాం బులగడ్డ ప్రధాన రహదారిపై మధ్యాహ్నం ఎస్సై రామకృష్ణ నేతృత్వంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు యువకులకు అనుమానస్పందంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకోగా వారి వద్ద 110 గ్రాముల గంజాయి లభ్యమైంది. వారి వివరాలు ఆరా తీయగా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ రాకేష్ అనే వ్యక్తి అట్టి 110 గ్రాముల గంజాయిని రూ.1500లకు పట్టణంలోని జవహర్ నగర్ కాలనీకి చెందిన సొనారి వెంకటేష్ బౌత్ అకాష్లకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. రాకేష్ నుంచి ఆ ఇద్దరు కొనుగోలు చేసిన గంజాయిని జిల్లాకేంద్రంలో అవసరమున్న వారికి గత కొంతకాలంగా అమ్మకాలు జరుపుతున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో ము గ్గురిపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపినట్లు ఎస్సై ప్రశాంత్ వివరించారు. నిషేధిత గంజాయి విక్రయాలు జరిపినా. సేవించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ తనిఖీ

నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలోని తాడ్వాయి పీహెచ్‌సీని, నార్లాపూర్, మేడారం, కాల్వపెల్లి ఆరోగ్య ఉపకేంద్రాలను డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట నార్లాపూర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో పెయింటింగ్ వేస్తుండగా పరిశీలించి, మంచిగా నాణ్యతగా ప్రోటోకాల్ ప్రకారం లోగోతో చేయాలని ఆర్టిస్ట్ కి సూచించారు. అనంతరం కాల్వపల్లి వెల్నెస్ సెంటర్ను సందర్శించారు. వెల్నెస్ సెంటర్ (సబ్ సెంటర్) తాళం వేసి ఉండడంతో మెడికల్ ఆఫీసర్ పై మండిపడ్డారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేడారం సబ్ సెంటర్, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏఎస్ఎంలు సూపర్వైజర్లు ల్యాబ్ టెక్నీషియన్‌లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో విధులు నిర్వహించే వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రణధీర్, చిరంజీవి, డిపిఎమ్ఓ సంజీవరావు, హెచ్ఈవో సమ్మయ్య, ఏఎస్ఎంలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



గాలివాన బీభత్సం

- లేచిపోయిన అగ్నిప్రమాద భాదితుల ఇళ్ల పైకప్పులు

నవతెలంగాణ-మంగపేట



గురువారం మధ్యాహ్నం వీచిన భారీ గాలివానలకు మండలంలోని నర్సిం హాసాగర్ గ్రామపంచాయతీ శనిగకుంట అగ్ని ప్రమాద బాదితుల తాత్కాలిక ఇళ్ల పైకప్పుల రేకులు లేచిపోయి నిరాశ్రయులయ్యారు. 2022 ఏప్రిల్ 28న గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 42 ఇల్లు అగ్నికి ఆహుతై కట్టు బట్టలతో మిగిలారు. ఈసందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎందరో అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి ఆ కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థికంగా సామాజికంగా ఆదుకున్నారు. ఈ క్రమంలో ప్రభు త్వం సైతం స్పందించి ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయల తక్షణ సహా యంతో పాటు నిత్యావసరాలు, దుస్తులు అందజేసింది. అదే సమయ్లో ఐటీడీఏ ఏటూరునాగారం నుండి నిరాశ్రయులైన 42 కుటుంబాలకు రేకులతో తాత్కాలిక షెడ్లను నిర్మించి త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చింది. వచ్చే ఏప్రిల్ నెలకు ఈ ఘటన జరిగి ఏడాది కావస్తున్నా ఆకుటుంబాలను ప్రభుత్వం ఆదుకున్నది లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతలోనే గురువారం వీచిన భారీ గాలి వానలకు ఆ షెడ్లు సైతం లేచిపోవడంతో గ్రామానికి చెందిన తోలెం నాగబాబ్నా, సమ్మయ్య, వెంటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, నరేందర్లకు చెందిన ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి అగ్ని ప్రమాదబాదితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు.



డాక్టరేట్ పొందిన అమర్‌సింగ్‌కు సత్కారం

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని ములుగు మండలం గ్రామం కాసిం దేవి పేట గ్రామ పంచాయతీ పరిధి రామయ్యపల్లెకు చెందిన గిరిజన బిడ్డ భూక్య అమర్‌సింగ్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా కాసిందేవిపేట సర్పంచ్ అహ్మద్ పాషా ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసిందేవిపేట గ్రామంలో ఒక ఆణిముత్యం మరొక ఆణిముత్యాన్ని తయారు చేయాలని విద్యార్థులు కష్టపడి చదివి డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య, వార్డు మెంబర్ గుండాల భాస్కర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, ఎండి అజార్, ఎండి రాజా హుస్సేన్, గుండాల రఘు, కవ్వంపల్లి ప్రభాకర్, అశోక్, కార్యదర్శి సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిరోజు ఏదో ఒక మిల్లెట్స్ తీసుకోవాలి

- ఐసీడీఎస్ సర్కిల్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ -ములుగు

ప్రతిరోజు భోజనంలో ఏదో ఒక రకం మిల్లెట్స్ తీసుకోవాలని ఐసీడీఎస్ సర్కిల్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. పోషణ పక్వాడ, పోషణ పక్షం లో భాగంగా గురువారం ములుగు ఎస్టీ కాలనీ అంగన్వాడీ పరిధిలో అంగన్వాడీ టీచర్ ఏ లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి పాల్గొని 6 నెలలు నిండిన బాబుకు అన్నప్రాసన చేశారు. ప్రతి బిడ్డకి ప్రతి రోజు బాలామృతం పెట్టాలని అన్నారు. అనంతరం 6 నెలల నుండి 3సంవత్సరాల వరకు పోషకాలు అందించాలన్నారు. హ్యాండ్ వాష్ చేయించి చూపించారు. కిచెన్ గార్డెన్ గురించి వివరించారు. ఇంటి పెరటిలో పెరిగిన కూరగాయలు ఆకు కూరలు పండ్లు ఇవి ఆర్గానిక్‌గా ఎక్కువ మందులు లేకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం సభ్యులు, ఆశ రజనీ, రమ,గర్భిణి స్త్రీలు, బాలింతలు, ఫాదర్స్, కిషోర బాలికలు పాల్గొన్నారు.



పోషకాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు నిత్యం పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీల సూపర్ వైజర్ సరస్వతి సూచించారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రుద్రారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లల తల్లులకు, గర్భిణీలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు. చిన్నారులకు హ్యాండ్ వాష్, అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తోన్న పాలు, గుడ్లు, బాలామృతం, పప్పులు, నూనెలు తదితర పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం ఇందిరా కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ ద్వారా ఇందిరానగర్ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరిరావు, పార్టీ మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, చల్లగురుగుల తిరుపతి, పబ్బోజు సత్యనారాయణ చారి, ఆకుల ప్రభాకర్, పగడాల వెంకటరెడ్డి, యాస నాగేందర్, తుక్కాని వంశీ, ప్రసాద్, శ్రీహరి, తుక్కాని భాగ్యమ్మ, గుగులోతు తిరుపతమ్మ కళ్యాణి, లక్ష్మి, జాడి రవి, చుక్క రీసన్, సాంబయ్య, సాంబయ్య కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

'గోటి తలంబ్రాల' కార్యక్రమం ప్రారంభం

- శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం

నవతెలంగాణ - ములుగు

ఈనెల 30న జరిగే శ్రీ రామ నవమి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (శ్రీ క్షేత్రం) లో 'గోటి తలంబ్రాల' కార్యక్రమం (వడ్లను వొలిచి తలంబ్రాల తయారి) ప్రారంభమైందని ఆలయ అధ్యక్షులు గంధ్రకోట కుమార్ గురువారం తెలిపారు. గోటి తలంబ్రాల కార్యక్రమం వచ్చే బుధవారం (ఈ నెల 29) వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. కళ్యాణానికి గోటి తలంబ్రాల తయారి లో మహిళలు ఎక్కువ గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బాబూరావు, కొత్తపల్లి జ్యోతి, తోట రాధ, గంధం రమ, కాపిడి లక్ష్మి, ఓదెల సరళ, గందె కవిత తదితరులు పాల్గొన్నారు.



రైతాంగాన్ని ఆదుకుంటుంది : అజ్మీర ప్రహ్లాద్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల పంటలను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే స్పష్టమైన హామీ ఇచ్చారని, వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికలను బట్టి పరిహారం అందుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. బీఆర్ఎస్ రైతు ప్రభుత్వమని అందుకే రైతుబంధు, రైతు బీమా దేశంలో ఎక్కడా లేని విధంగా అమలుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధరావత్ రంజిత్ బొల్లం ప్రసాద్, సామ రామ్‌రెడ్డి, కొంపెల్లి కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

- ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ- ములుగు

ఆసుపత్రికి వచ్చే రోజులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. గురువారం ములుగు జిల్లా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, ఆసుపత్రిలో ఎంతమంది స్పెషలిస్ట్ వైద్యులు పనిచేస్తున్నారు, వారి హాజరయ్యే విధి సమయాలు, ప్రధాన కార్యాలయ నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ములుగు వెలుగు యాప్‌లో 15 రోజుల ఆసుపత్రి సిబ్బంది హాజరును పరిశీలించారు. అవుట్ పేషెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ల గదులు, లేబొరేటరీ, ఎక్స్-రే గది, సిటీ స్కాన్ గదిని తనిఖీ చేసి పరీక్షా పరికరాలు, మొదలైన వాటిపై ఆరా తీశారు. అనంతరం సూపరింటెండెంట్, స్పెషలిస్ట్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. వైద్యుల డ్యూటీ టైమింగ్స్, ఓపీ అటెండ్, హెడ్‌క్వార్టర్స్ నిర్వహణపై జిల్లా హెడ్‌క్వార్టర్స్, ఐటీడీఏలో కొన్ని ఫిర్యా దులు వస్తున్నాయని, స్పెషలిస్ట్ డాక్టర్లు సమయపానల సరిగా



పాటించడం లేదని అన్నారు. అనంతరం సూపరింటెండెంట్ పి జగదీశ్వర్ అధ్యక్షతన వైద్యులతో సమక్ష సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా ఏ టూర్‌నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రికి చాలా కేసులు రిఫర్ అవుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో చాలా మంది స్పెషలిస్ట్ వైద్యులు పనిచేస్తున్నారని, రోగు లు ఆసుపత్రికి వస్తారని పీఓ తెలిపారు. ప్రతి వైద్యుడు బాధ్యతతో అటువంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. స్పెషలిస్ట్ వైద్యులందరూ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ములుగు హాస్పిటల్ నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్వే(ఎన్క్యూఏ ఎస్)కు ఎంపికైందని, ఈనెల 21న పస్రా గ్రామంలో ఎన్క్యూఏఎస్ ఎంపికపై షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ సంద ర్శించిన సందర్భంగా సూపరింటెండెంట్‌ని, స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బందిని అభినందించారని అన్నారు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య కూడా ఆసుపత్రికి అవసరమైన అన్నీ వసతులు సమర్పిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ జాన్సన్, డాక్టర్ బివి.వంశీకృష్ణ,డాక్టర్ ఎ సజన, డాక్టర్ పట్టాభి రామారావు, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ పి శ్రమలత, డాక్టర్ సిహెచ్ సుధీర్ రెడ్డి, డాక్టర్ ఎస్ సుష్మ, డాక్టర్ ఎస్ అనిల్ కుమార్, డాక్టర్ కె స్వప్న, డాక్టర్ లిఖిత వడ్డేపల్లి,డాక్టర్ బి నవీన్ గౌడ్, డాక్టర్ డి అనిత శ్రీ, డాక్టర్ జి దీప,డాక్టర్ మౌనిశ్రీ,డాక్టర్ ఎం వినయ్ భాస్కర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే రాహుల్‌గాంధీపై అరెస్టు తీర్పు

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గనిన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

రాజకీయ కుట్రతోనే మోడీ ప్రభుత్వం ఈరోజు సూరత్ కోర్టు నుండి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అరెస్టు తీర్పును ఇవ్వడం జరిగిందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అరెస్టు తీర్పుకు నిరసనగా గురువారం రేగొండ మండలంలోని బాలయ్యపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ 2019లో కర్ణాటక రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీపై మోడీ ప్రభుత్వం పరువు నష్ట దావా కేసు వేసిందని గుర్తు చేశారు.అయితే, విచారణ సందర్భంలో రాహుల్ గాంధీ తను ఎలాంటి కామెంట్స్ చేయలేదని వివరణ ఇచ్చారని అన్నారు. నేడు సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం సరికాదని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి దినదిన ప్రజల ఆదరణ చూసి ఓర్వలని ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ కుట్రలు చేయడం సరైనది కాదని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, మేకల బిక్షపతి, కనకం రమేష్, మెట్టే కిరణ్, బొజ్జం రవి, ముల్కనూరి బిక్షపతి, తొట్ల కుమార్, వంగ బాలయ్య, బట్టు రాజు, తొట్ల ఐలయ్య, సాంబయ్య తదితరులు ఉన్నారు.



నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై ఉద్దేశ పూర్వకంగా పెట్టిన కుట్ర కేసును నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దేవన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజా క్షేత్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ నిరంతరం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా మా నాయకుడి పై ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయదని అన్నారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కూనమల్ల రాజన్న, భౌతు రాజేష్, పొనకంటి శ్రీనివాస్, బొడ్డు అశోక్, చల్లూరి సారయ్య, నగునూరి రజినీకాంత్ గౌడ్, సుభాష్, ఉస్మాన్, చుంచుల మహేష్,శనిగరపు పవన్ కుమార్, బుల్లెట్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మండలాల్లో నెలకొన్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. అనంతరం గిరిజన బాలికల గురుకుల కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షల సరిళిని ఆయన పరిశీలించారు. కార్యాలయంలో ప్రిన్సిపల్ వసుందర, లెచ్చరర్లతో పరీక్షలపై ఆరా తీశారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని ఇన్విజిలేటర్లు తెలిపారు. మండల కేంద్రంలో పక్కా భవనంతో తహశీల్దార్ కార్యాలయం నిర్మించాలని స్థానిక రైతులు, ప్రజలు అడిషనల్ కలెక్టర్‌ను కార్యాలయంలో కోరారు.ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అడిషనల్ కలెక్టర్ వెల్లడించారు. అలాగే ముల్లకట్ట బ్రిడ్జి వద్ద అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సంజీవను ఆదేశించారు. ఆయనవెంట ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.



జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గిరిజన కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ - కాటారం

అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే 37వ జాతీయ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే తెలంగాణ జట్టులో కాటారం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ హరిగొప్పుల రాజేందర్ గురువారం తెలిపారు. ఈ నెల 12న నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బాలుర సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించిందన్నారు. ఈ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు సభ్యులైన కాటారం గిరిజన కళాశాల విద్యార్థులు టి. జితేందర్, కె. అశోక్ తెలంగాణ జట్టు తరుపున అస్సాంలో ఈ నెల 27 నుండి జరగబోయే జాతీయ స్థాయి బాలుర సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో ఆడనున్నారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు, బాసర వేణి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి ఎన్ ప్రభాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, పిడి మంతెన శ్రీనివాస్, హౌస్ మాస్టర్ కె రాజయ్య, పిఈటిసతీష్, ఉపాధ్యాయులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు పంచాయతీ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట



నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ జాతీయ గ్రామపంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ పంచాయతీ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం 11గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. విశిష్ట అతిథులు హాజరవుతున్నందున మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు పూర్తిస్థాయిలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ- ములుగు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు మండల అధ్యక్షులు రాజకుమార్ డిమాండ్ చేశారు. భగత్ సింగ్ 92వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ములుగు అధ్యక్షులు డి రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ భారత రత్న గౌరవాన్ని కల్పిస్తూ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. నిరుద్యోగ యువతకు భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ అమలు చేయాలన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ కేజీ టు పీజీ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. నాయకులు జే శివాజీ, జే రాజవర్ధన్, జే సుదర్శన్, జే అంజి పాల్గొన్నారు.



భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలి: ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి

భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోత్కు ప్రవీణ్ కోరారు గురువారం భగత్ సింగ్ 92 వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో వేడుకలను కారణంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సోతుకు.ప్రవీణ్ కుమార్, వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు వదిలిన షాహిద్ భగత్ సింగ్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు. భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ ఆశయ సాధనకై ప్రతి ఒక్క విద్యార్థి, పాటుపడాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, పోతుల పవన్, పంగా మహేందర్, జడల రాజేశ్వరి, గుండారపు సాయి, పెండ్యాల సాయి చందన,తిరుపతి, ఆరబైన వెంకటేష్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

దేశభక్తి గల మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం గురువారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కురపాటి వెంకటనారాయణ, తుడుం దెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రషీద్ ద్రావిడ అన్నారు. ములుగులో భగత్‌సింగ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనగా భగత్ సింగ్ వర్ధంతి సభ ప్రారంభించారు.

బిట్స్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలాజీ ఇంటిగ్రేట్ టీచింగ్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేట్ పాఠశాల ముందు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ....జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో తరగతి గదుల్లో పూర్తిస్థాయిలో వెల్తురు లేకపోవడం వల్ల యాజమాన్యం ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేసి క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థులకు బోర్డు పై అక్షరాలు పూర్తిస్థాయిలో కనబడకపోవడంతో సైట్ వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు. గతంలోనే జిల్లావిద్యాశాఖ అధికారులక ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.



పాఠశాలకు పూర్తిస్థాయిలో ఆటస్థలం లేకపోవడం వల్ల విద్యార్థులు మానసికోలస్సానికి దూరమవుతున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని లేదంటే పాఠశాలను మూసి వేసే వరకు ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు ప్రేమ్‌కుమార్, మట్టెవాడ సురేష్, కార్తీక్, అఖిల్, సాయి చరణ్ ,నవీన్ శివ, నరేష్, తిలక్ టైగర్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ గణేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ చంద్రకాంత్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కంటి వెలుగు పనితీరును అక్కడున్న ప్రజాప్రతినిధులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అల్లం రాజ్‌కుమార్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్, సీహెచ్ఓ సదానందం,హెల్త్ అసిస్టెంట్ జంపయ్య , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ విజయ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంధత్వము నివారణయే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దతూండ్ల సర్పంచ్ ఇనుగంటి విజయ కోరారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణతో కలిసి పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు ప్రారంభించి సర్పంచ్ మాట్లాడారు. కంటి వెలుగు క్యాంపులో వైద్యులు అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేస్తారని అన్నారు. వార్డు సభ్యులు, ఐకెపి, ఐసిడీఎస్, రేషన్ డీలర్లు, కంటి వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు వినియోగించుకోవాలి : సర్పంచ్ రజిత రాజు

నవతెలంగాణ-రేగొండ

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ చిగురుమామిడి రజితరాజు అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకొని కళ్ళద్దాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో వారి కళ్ళను పరీక్షించుకొని అద్దాలను తీసుకోవాలని అన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ల కోసం వరంగల్ లోని వివిధ ఆసుపత్రులకు పంపించి ఉచితంగా కంటి ఆపరేషన్లను చేయనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ గండు కుమారస్వామి, వైద్యులు గౌతమ్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి స్వప్న ఏఎన్ఎంలు రాధిక, శారద, ఐసీడీఎస్ సీసీ ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు కవిత, విజయ, వీవో కుమారస్వామి, ఆశాలు స్వప్న, అశ్విని పాల్గొన్నారు.

కంటివెలుగు ఉపయోగకరం : సర్పంచ్ అనితరాణివినయ్‌కుమార్

నవతెలంగాణ - ములుగు

కంటి వెలుగు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జంగాలపల్లి సర్పంచ్ మసరగాని అనితరాణివినయ్‌కుమార్ అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం పిహెచ్‌సి పరిధి జంగాలపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్యాంపునకు వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనితరాణి రిబ్బన్ కట్ చేసి మాట్లాడారు. కంటి వెలుగు ప్రోగ్రాం ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపట్టే కంటి వెలుగు కార్యక్రమాన్నీ ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మసరగాని వినయ్‌కుమార్, ముడతనపల్లి మోహన్, శ్రీధర్, చిట్టిబాబు, గుండ మొగిలి, వైద్యాధికారి నవ్యరాణి, అష్టమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్వైజర్ ఉష, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఏఎన్ఎంలు గంట రమ, సావిత్రి, ఆశాలు మంజుల, పూలమ్మ మమత, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ములుగు నూతన ఎస్ఐ పవన్‌కుమార్‌కు కాంగ్రెస్ సన్మానం

నవతెలంగాణ - ములుగు

ములుగు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కుమార్‌ను కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు కంబాల రవి, మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవంత్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, జిల్లా నాయకులు నల్లెల్ల భరత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



అమరుల త్యాగాలను స్మరించుకుందాం

- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

భారత దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన అమరులను త్యాగాలను స్మరించుకుందామని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసిన తస్లీమా నివాళులర్పించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే ప్రాణాలను వదిలిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లు యువతకు స్ఫూర్తిగా నిలిచారని, యువకులు వారిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రిజిస్ట్రేషన్ దారులు, తదితరులు ఉన్నారు.

వీఓఏల సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్



వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని యూనియన్ నాయకులు గురువారం డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తంకు సమ్మె నోటీస్ అందించారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో గ్రామ పరిధిలో పనిచేస్తున్న వీఓఏలకు గౌరవ వేతనం రూ.3900 ప్రభుత్వం చెల్లిస్తుందని, కనీస అవసరాలకు కూడా ఈ వేతనం సరిపోవడం లేదని వాపోయారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే వీఓఏల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. అన్ని రకాల పనులను నిలిపివేస్తూ 2/4/2023 వరకు సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26000 చెల్లించాలని, వీఓఏలకు రూ.10,00000 సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులు అయిన వీఓఏలకి సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. ప్రభుత్వం నుండి స్పందన లేకుంటే నిరవధిక సమ్మె నిర్వహించడా నికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, శ్రీశైలం, సజన్, అవినాష్, చందు, అనిల్, రాజన్న, శంకర వర్ధ, మల్లేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మేయర్

నవతెలంగాణ-వరంగల్



అకాలవర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రంగాపురం గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు గురువారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి, భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 25న దివ్యంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా మహిళలు , పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సంక్షేమ అధికారి ఎం.సబిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మార్చి 25న నాలుగవ శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. హనుమకొండ జిల్లా అధికారులు పోలీసు, విద్యాధికారి ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఎంజిఎం సూపరింటెండెంట్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ,జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి, జిల్లా బీసీసంక్షేమ అధికారి, జిల్లా మైనారిటీ అధికారి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి హాజరై దివ్యాంగుల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని కోరారు.

దేవాదుల లింకు కోసం పెద్ది వెంటబడ్డాడు : సీఎం

ఫలితమే నేడు రెండో పంట 30 వేల ఎకరాలలో సాగు

రైతులను ఉద్దేశించి మాట్లాడిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నర్సంపేట

పాకాలకు దేవాదుల ఎత్తిపోతల లింకు కోసం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాతో వెంటపడి పోరాడినాడని దాని ఫలితమే నేడు రెండో పంటకు 30 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. దుగ్గొండి మండలం అడవిరంగాపురం గ్రామంలో పంటల పరిశీలన అనంతరం రైతులను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు.ఎన్నో ఇబ్బందులు పడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ సరఫరా..ప్రాజెక్టులు నిర్మించుకున్నామన్నారు. పంటలకు నీళ్ల ఇచ్చుకుంటున్నామని, రాష్ట్ర ఆదాయం కూడ పెరగిందని తెలిపారు. పాకాలకు శాశ్వతంగా నీళ్ల కోసం దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం ఎమ్మెల్యే ఎన్నో సార్లు వెంటపడ్డాడన్నారు. దాని ఫలితమే రెండో పంటకు నీళ్లందుతున్నాయని చెప్పారు. ఇలా రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు గోదావరిపై నిర్మించుకున్నామని అంతటా పంటలు బాగా పండుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా అభివృద్ధిని చేసుకునేందుకు ముందుకు సాగుతామన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, టీ.రాజయ్య, గండ్ర వెంకట్రామిరెడ్డి, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-మట్టెవాడ



దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలతో పాటు తెలంగాణ ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పోతన నగర్ రోడ్డులో టిఆర్ఎస్ పార్టీ 11 ,29 డివిజన్లలోని కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని మణిద్వీప గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ మేయర్ గుండు సుధారాణితో కలిసి విచ్చేసిన ఆయన రెండు డివిజన్లలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ పేదింటి ఆడబిడ్డలకు ఒక తండ్రిలా షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ సాధించాక రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని పశ్చిమ నియోజకవర్గం అభివద్ధిలో ముందు వరుసలో నిలుస్తుందని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కూడా చైర్మన్ సుందర రాజు యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, రెండు డివిజన్ల పార్టీ అధ్యక్షులు, బూతు కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్ సమీక్షకు అధికారులేరి?

అధికారులు లేకుండానే సమావేశం ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సమావేశ మందిరంలో పోషణ్‌పక్వాడ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ కార్యక్రమం ప్రారంభించిన అరగంటకు ఒక్కొరు వస్తూ ఉన్నారు. కొంత మంది జిల్లా అధికారులు లేకుండానే కార్యక్రమం కొనసాగింది. చాలా మంది సీడీపీవోలు, సూపర్వైజర్లు సమావేశానికి ఎలాంటి ప్రణాళిక లేకుండా రావడంతో కలెక్టర్ ఈ ప్రోగ్రాన్ని తప్పకుండా గ్రౌండ్ లెవల్లో తీసుకెళ్ళాని వారికి సూచించారు. సీడీపీవోలను ప్రోగ్రాం లో మీరు చేసిన కార్యక్రమాలు ఏమిటి అని అడిగారు. అంగన్వాడి సెంటర్ లను రోజు ఎక్కువ సంఖ్యలో విజిట్ చేయాలని సూచించారు.

అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి


నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్‌లో సర్వే నెంబర్ 488, 489లో గల భూములలో లబ్ధిదారులకు తెలియకుండానే అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 లో కొంత మంది దళితులకు అసైన్డ్ భూములను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.అట్టి భూములలో 6 గుంటల భూమిని అన్నారంషరీఫ్ గ్రామానికి చెందిన కూరపాటి సోమయ్య, వెంకటేశ్వర్లు, ఎండి నర్సింగం,పి.యాకేశ్వర్లు, అనబత్తుల కేదారిలు దళితులకు ఎలాంటి సమాచారం లేకుండానే సాదాబైనామా లో పేర్లు అక్రమంగా పట్టా చేసుకున్నారన్నారు. వీరిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధిత దళితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఆయన తో పాటు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా


నవతెలంగాణ-ఐనవోలు



మండలం పంతిని గ్రామానికి చెందిన చిర్రరాజు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చిర్ర రాజు కి రూ.2.50 లక్షల ఎల్వోసీ ని హన్మకొండ ప్రశాంత్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థికసాయం బాధితులకు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పంతిని మాజీ సర్పంచ్ సదానందం, ముంజ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ డాక్టర్ విజయకు సన్మానం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



టేకులకుంట తండా సర్పంచ్ డాక్టర్ మాలోత్ విజయప్రతాప్‌సింగ్ కేయూలో డాక్టరేట్ పొందిన సందర్భంగా గురువారం తండాలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు. సర్పంచ్‌గా సేవలందిస్తూనే పరిశోధనలో రాణించిన విజయను పలువురు అభినందించి ప్రశంసించారు. ప్రకటించిన గ్రామ ఉపసర్పంచ్ పరమేష్‌నాయక్, అమీన్‌పేట్ ఉప సర్పంచ్ చిలుకూరి ఎల్లయ్య, టేకులకుంట తండా వార్డుసభ్యులు సుజాత భీక్య నాయక్, బాలాజీ నాయక్, నరేష్ నాయక్, బాలకష్ణ నాయక్, లలిత భద్రునాయక్,అనిత, రేణుక, వంశీ నాయక్, జమ్లు నాయక్, దయాకర్, గై శోభన్ బాబు తదితరులు సర్పంచ్‌ని సన్మానించారు.

పేపర్ లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : సీపీఎం

సీపీఎం వరంగల్, హన్మకొండ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాలు





నవతెలంగాణ-వరంగల్/ హనుమకొండ

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన పబ్లిక్ సర్వీస్ కమీషన్ పేపర్ లీకేజీ అంశంపై సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య , సిపిఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణిలు అన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలని పార్టీ పిలుపు మేరకు వేరువేరుగా నిర్వహించిన ర్యాలీ, నిరసన కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం ఫలితంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తు ఉద్యోగాల నోటిఫికేషన్ రావడంతో హాస్టల్లో ఉంటూ కోచింగ్‌లకు లక్షల రూపాయల ఖర్చుపెట్టి ఎంతోకష్టపడి చదివి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు ఈ ఘటన తీవ్ర నష్టం, మనస్థాపానికి గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్1 ప్రిలీమ్స్, ఇతర పరీక్షలను రద్దు చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. అభ్యర్థుల తల్లి తండ్రులు అప్పులు చేసి పిల్లలను కోచింగ్ పంపించి చదివిస్తే, పరీక్షలు రాశాక ఇప్పుడేమో ప్రభుత్వం పేపర్ లికేజ్ అని పరీక్షలు రద్దు చేసారని, ఇదేమి న్యాయం అన్నారు.

రాష్ట్ర మంత్రి ఏమో ఒక్కరు ఇద్దరు చేసినతప్పు వలన ఇలా జరిగిందనడం సిగ్గుచేటు అన్నారు. టీఎస్పీఎస్సీ నియామకాల విషయం లో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్ ,కమిషనర్, కార్యదర్శి మొత్తం సభ్యుల పాత్ర పైన విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై విచారణ ఏర్పాటు చేయబడ్డ సిట్ 8 మందిని నిందితులను రిమాండ్‌కు పంపడం విచారణ జరుగుతుంటే అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని డిపార్ట్ మెంట్ వ్యవహారాలు పరీక్షపేపర్లు,కీలకమైన పాస్‌వర్డ్ కమిషనర్ లేదా చైర్మన్, సెక్రటరీలకు మాత్రమే పాస్వర్డ్ తెలుస్తుంది కానీ సెక్షన్‌ఆఫీసర్ ఇంత కీలక మైన పేపర్లను ఫోటో తీసుకున్నాడంటే అక్కడవాటి భద్రత కల్పించడంలో ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్ధ మవుతుందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అంతరం మాలోతు సాగర్ మాట్లాడుతూ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి, సర్వీస్ కమీషన్,కమిటీ సభ్యులను తొలగించి కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని,పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లికేజీ విషయంలో ఎవరు ఉన్న వదిలిపెట్టవద్దు అన్నారు. తప్పులు చేసిన వారిని శిక్షించాలి కానీ ఎన్నో సంవత్సరాలనుండి కష్టపడి చదివి క్వాలిఫై అయిన అభ్యర్థుల పరిస్థితి ఏంటని క్వాలిఫై అయిన అభ్యర్థుల అందరికి న్యాయం చెయ్యాలని అన్నారు.అంతరం నలిగంటి రత్నమాల మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పొరపాటు వలన 30 లక్షల మంది నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడం సరైనది కాదన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాల వల్ల తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం వైఫల్యం వలననే ఇలా జరిగిందని, లక్షలు మంది జీవితాలతో ఆడుకోవడం మంచిది కాదన్నారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమాల్లో వరంగల్, హన్మకొండ జిల్లాల సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు ఎండి భోషేర్, ఎం. చుక్కయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, మందసంపత్, నాయకులు తొట్టె మల్లేశం, డి. భానునాయక్, నోముల కిషోర్,అకినపెల్లి యాదగిరి, రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణేపాక ఓదెలు, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, జన్ను సురేష్, రమేష్, కల్పన, సుస్మిత, పాషా, సుమన్, సునీత, సీపీఎం హన్మకొండ అలీ,కుమారస్వామి, రాజేందర్, వెంకట్, కావ్యశ్రీ, శ్వేత, సుకర్ణ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలి

శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీలో హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవతెలంగాణ-కాజీపేట

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. కాజీపేట మండలం మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం నందు శిక్షణ పొందిన మహిళలకు జిల్లా అధికారిని పి.జయశ్రీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ స్విక్త పట్నాయక్ హాజరైజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా అధికారిని పి.జయశ్రీ శిక్షణ కేంద్రంలో మహిళల కొరకు అందించే కోర్సులు, శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన మహిళల కొరకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్విక్త పట్నాయక్ మాట్లాడుతూ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభం నుండి నేటి వరకు పదివేల మంది మహిళలకు పైగా శిక్షణ ఇవ్వడం శిక్షణ పొందిన వారిలో 8వేల మందికి పైగా ఉపాధి పొందడం అభినందనీయమన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలని ఉద్దేశంతో మహిళా ప్రాంగణం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. రెండున్నర నెలల పాటు మహిళా సెక్యూరిటీ సూపర్వైజర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉద్యోగంలో చేరే పత్రం, ప్రాథమిక వైద్య చికిత్స రెండవ సంవత్సరం శిక్షణ పొందుతున్న మహిళలకు, మొదటి సంవత్సరంలో శిక్షణకు హాజరైన మహిళలకు కీట్లుపంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రాథమిక వైద్య చికిత్స నర్సు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు అబ్రాడ్స్ వెళ్లే అవకాశాలు లభించడం గర్వించే విషయం అన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

అనంతరం పి.జయశ్రీ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో మహిళల కొరకు పలు కోర్సులలో శిక్షణివ్వడం జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అలాగే హిజ్రాలకు ఉపాధి కల్పించ డం కొరకు అతిత్వరలో శిక్షణకోర్సుప్రారంభించాలనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలిపారు. శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు అన్ని వసతు లతో శిక్షణ అందిస్తున్నట్లు, రూ.75 లక్షల వ్యయంతో ప్రాంగణ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తికర కోర్సులలో శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకవరం శ్రీనివాస్ కుమార్, కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్, బొల్లికొండ వినోద్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ ముందు రైతుల ధర్నా

రైతులకు పరదాలు ఇవ్వని అధికారులు

వర్షంతో తడిసిన మిర్చి

కార్యదర్శి హామీతో ఆందోళన విరమణ

పత్తాలేని మార్కెట్ కమిటీ పాలకవర్గం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ ముందు మిర్చి రైతులు సుమారు రెండు గంటలసేపు ధర్నా నిర్వహించారు. దీనితో సుమారు కిలోమీటర్ పొడవున వాహనాలు ఎక్కడికక్కడే నిలిచాయి. వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు గురువారం రైతులు పెద్ద ఎత్తున మిర్చి తీసుకువచ్చారు సాయంత్రం కురిసిన అకాల వర్షంతో మార్కెట్లో ఉన్న మిర్చి బస్తాలు తడిచాయి దీనితో వ్యాపారులు క్వింటాకు రూ.15 వందల నుండి 2వేల వరకు ధర తగ్గించడంతోపాటు బస్తాకు ఐదు కిలోల తరుగు తీయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులందరూ మార్కెట్ ప్రధాన గేటు ముందు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్న విషయం మార్కెట్ అధికారులకు పాలకవర్గానికి తెలిసినప్పటికీ ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మార్కెట్ యార్డ్ కు మిర్చి పెద్ద ఎత్తున వస్తున్న రైతులకు కావలసిన కనీస ఏర్పాట్లు చేయలేదని అన్నారు. గతంలో వర్షం వస్తే రైతుల ధాన్యం తడవకుండా తగినన్ని పరదాలు ఇచ్చేవారని కానీ ఇప్పటి పాలకవర్గ సభ్యులు గానీ, అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు వారి అసమర్థత వల్లే మిర్చి బస్తాలు తడిచాయని అన్నారు. మిర్చికి ధరలు అయినప్పటికీ ఇంకా కాంటాలు పెట్టలేదని, సాయంత్రం కురిసిన అకాల వర్షాల వల్ల అధికారులు ధరలు తగ్గించడంతో పాటు, బస్తాకు ఐదు కిలోల చొప్పున తరువు తీయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇదే విషయంపై తాము ప్రశ్నిస్తే మీకు ఇష్టమైతే అమ్ముకోండి లేదా కోల్డ్ స్టోరేజ్ లో పెట్టుకోండి ఇంటికైనా తీసుకెళ్లండి అని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చివరికి మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్ రైతులతో మాట్లాడి రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కానీ పాలకవర్గ సభ్యులు గానీ ఇటువైపు తొంగిచూసిన పాపాన పోలేదు.

సకాలంలో పరదాలు ఇవ్వలేదు : మల్లయ్య, భూపాలపల్లి జిల్లా



మార్కెట్ అధికారులు సకాలంలో పరదాలు ఇవ్వకపోవడం వల్లనే మిర్చి బస్తాలు తడిచాయి. ఈరోజు కొత్త సాలు అని రైతులు పెద్ద ఎత్తున మిర్చిని తీసుకువస్తే అధికారులు ధరలు తగ్గించి కొనుగోలు చేశారు. సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికి బస్తాకు 5 కిలోల తరుగుతోపాటు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తామన్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మకానికి తీసుకువస్తే వ్యాపారులు అధికారులు కలిసి రైతులను దోచుకుంటున్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-రాయపర్తి

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డిసిఈబి సెక్రటరీ, మండల నోడల్ ఆఫీసర్ గారె కష్ణమూర్తి అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆదేశాల మేరకు మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను, మిడే మిల్స్ నిర్వహణను పరిశీలించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ పది జీపీఏతో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించాలి అని సూచించారు. సబ్జెక్టుల వారీగా వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవతో బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు సులభ పద్ధతులలో బోధించాలని పేర్కొన్నారు. గణితం, సైన్స్ తదితర క్లిష్టతరమైన సబ్జెకుల్లో అర్థమయ్యేలా పాఠ్యాంశాలను చెప్పాలన్నారు.



ఉపాధ్యాయులు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ప్రత్యేకంగా ప్రశ్నలు రూపొందించి పరీక్షలు నిర్వహించాలని కోరారు. తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయనతోపాటు ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు శేఖర్, సురేందర్, మురళి తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ సారు ఆదుకోవాలి మీరు

ఆవేదన వ్యక్తం చేస్తున్నరైతులు

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కురిసిన వడగళ్ల వానతో తమ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం అడవి రంగాపురం గ్రామ పరిధిలో సుమారుగా 1780 ఎకరాలు వడగళ్ల వానకు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అందులో 1000 ఎకరాలు మొక్కజొన్న, 780 ఎకరాలు వరి, టమోటా వంటి పంటలు నష్టపోయాయని రైతుల ఆవేదన వ్యక్తంచేశారు.

కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : కోడెం రమేష్ రంగాపురం కౌలు రైతు



అడవి రంగాపురం గ్రామ పరిధిలో ఐదున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని పంట వేస్తే అందులో 5 ఎకరాలు మొక్కజొన్న, 20గుంటలు వరి అకాల వర్షానికి పంట అంతా దెబ్బ తిన్నది. పట్టాదారు రైతుల నుండి లిస్టును అధికారులు తీసుకుని వెళ్లారు. కౌలుకు తీసుకొని పండించిన కౌలు రైతుదారుల నుండి తమ పేర్లు అధికారులు తీసుక వెళ్ళలేదు. కౌలుకు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందే విధంగా సీఎం కేసీఆర్ చూడాలి.

అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టినం : గుల్లపల్లి చంద్రశేఖర్, రైతు అడవి రంగాపురం



అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టినం, 10 నుండి 20 కిలోల రాళ్ల వర్షం పడ్డది. ఐదు ఎకరాల మొక్కజొన్న ఎకరం మిర్చి 20గుంటల టమాట 20 గుంటల బెండ తోట దెబ్బ తిన్నది. గత సంవత్సరంలో వడగళ్ల వానికి ఐదు ఎకరాల మొక్కజొన్న రెండు ఎకరాల మిర్చి దెబ్బతిన్నది అప్పుడు కూడా ఏవో వచ్చి ఎన్నిఎకరాల పంట దెబ్బతిన్నదో అనే వివరాలు తీసుకొని పోయి ఇంతవరకు ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదు. ఈ సంవత్సరం కూడా వడగళ్ల వానికి పంట అంతా నేల పాలయ్యింది. ముఖ్యమంత్రి కెసిఆర్ సారు ఇప్పుడైనా నష్టపరిహారం ఇవ్వాలి.

వడగళ్ల వానికి కన్నీళ్లు మిగిలాయి : భూక్య స్వామి, రాజతండా రైతు



ఇటీవల కురిసిన అకాల వర్షానికి చేతికి వచ్చే పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆరు ఎకరాల మొక్కజొన్న , వరి పంట అంతా దెబ్బతినడంతో నిస్సాయి స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం మమ్ముల్ని ఆదుకోవాలి.

దెబ్బతిన్న పంటలను చూస్తే పానం అవిసిపోతుంది : అజ్మీర గోపాల్ అడవి రంగాపురం



అడవి రంగపురం గ్రామ పరిధిలో 5ఎకరాల మొక్కజొన్న,5ఎకరాల వరి వేసాను. వడగళ్ల వాన కి మొత్తం పది ఎకరాలు నేలమట్టం అయినది. దెబ్బతిన్న పంటలను చూస్తే పానం అవిసి పోతున్నది.ఈ సారైనా ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇచ్చి మమ్ముల్ని ఆదుకోవాలి.

మన ఊరు-మన బడిపై ఎమ్మెల్యే అరూరి సమీక్షా

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో మనఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివద్ధి పనులపై వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హన్మకొండ ప్రశాంత్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మొత్తం మనఊరు-మనబడి కింద ఎంపిక అయినటువంటి 72 పాఠశాలలో చేపట్టిన అభివద్ధి పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తిచేసిన పాఠశాలను ప్రారంభించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడిలో ఎంపిక కానీ పాఠశాలను కూడా వాటి స్థితిగతులను పరిశీలించి తగిన ఎస్టిమేషన్లు తయా రుచేసి అందించాలని అవసరమైతే ఎమ్మెల్యే సొంత నిధులతో రిపేర్ చేయడానికి ఎస్టిమేషన్ తయారుచేసి అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రవీందర్, ఏఈలు, నోడల్ ఆఫీసర్లు, మనబడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు కొండంత అండ కళ్యాణలక్ష్మీ పథకం

నవతెలంగాణ-సంగెం



కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకాలు పేద,మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని పరకాల శాసన సభ్యులు చల్లాధర్మారెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూతనందించే బహత్తర పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.గీసుగొండ మండలం నందనాయక్ తండాకు చెందిన ఒకరికి , గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన ముగ్గురి లబ్దిదారులకు 4,00,464 రూపాయల విలువచేసే కల్యాణ లక్ష్మి చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాల ద్వారా ఒక లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైనా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, జిల్లా సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరు మాత్రమే త్రాగాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రతి ఒక్కరు శుద్ధి చేసిన స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే తాగాలని మారి సంస్థ కోఆర్డినేటర్ కష్ణమూర్తి అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం' సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రన్నింగ్, క్విజ్, చిత్రలేఖనం,పరుగుపం దెం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసునూరి నర్సయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా చేత బహుమతి ప్రధానోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మారి సంస్థలో కోఆర్డినేటర్ రాగి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ, మానవ శరీరానికి అదే ముఖ్యమైనది నీరు అన్నారు. స్వచ్ఛమైన నీటిని తాగడం వలన మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు అనారోగ్యం సమస్యల బారిన పడకుండా విద్యార్థులు వారి కుటుంబ సభ్యులకు స్వచ్ఛమైన నీటిని మాత్రమే సేవించాలని సూచించాలని కోరారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎస్ఎంసి చైర్మన్ బాల్యరమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా వుందని, ఇలాంటి సృజనాత్మక కార్యకలాపాలకు ప్రభుత్వేతర సంస్థలు సహకరించడం వలన ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజల్‌వాటర్ ప్లాంట్ యజమాని తోటరాజు, సేఫ్ వాటర్ విజయలక్ష్మి, శ్యాంసుందర్, పాఠశాల ఉపాధ్యాయునీలు భ్యూల, రాజకుమారి, అనిత, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాకలో జీపీ నిధులతో చేపడుతున్న గ్రావెల్ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

కొడవటూర్ సిద్ధేశ్వరుని ఆదాయం 5,49,464 రూపాయలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవటూర్ సిద్దేశ్వరుని ఆదాయం ఐదు లక్షల 49 వేల 464 రూపాయలు వచ్చిందని, గురువారం ఆలయంలో నల్లగొండ జిల్లా పర్యవేక్షణ అధికారి బి.సమత ఆధ్వర్యంలో హుండీ లెక్కించడం జరిగిందని ఆలయ ఈవో వంశీ తెలిపారు. ఇందులో శివరాత్రి సందర్భంగా స్వామి వారి కట్నాల ద్వారా 67,901, హుండీ నుండి 4,81,563లు లభించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు ఓం నమశివాయ, మహాశివుడు,సంగమేశ్వర్, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మధు, భాను ప్రకాష్ రెడ్డి, దేవాలయ భక్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పదవతరగతి క్లాస్‌మేట్ సుబ్బురు వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఎస్ఎస్‌సీ మిలీనియం బ్యాచ్ (2000) సహాయనిధి నుండి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిలీనియం అధ్యక్షులు ఉపాధ్యాయుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నీల కుమార్, గొట్టె కరుణాకర్, వార్డ్ మెంబర్ కవం కరుణాకర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవరకొండ బలరాం, పందిపెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా ఈ నెల 27న జనగామలో జరిగే సీపీఎం బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదుట జన చైతన్య యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీ(ఐ)ఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చ్ 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని, ప్రజలు ప్రజాస్వామికవాదులు,లౌకికవాదులు,మేథావులు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాకర్ల యాదిరెడ్డి, గడ్డం యాదగిరి, జి.రాములు, ఉప్పలయ్య, ప్రణయ్ ఎల్లయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాపోరు యాత్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ తలపెట్టిన ప్రజా పోరు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయం(ధర్మన్న భవన్)లో జరిగిన కేసముద్రం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని, కాజీపేటలో రైల్వే పరిశ్రమ స్థాపించాలని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి తగిన నిధులు కేటాయించాలని, పోడు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని, గనుల ప్రైవేటీకరణ నిలిపివేసి, సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ నిర్వహించాలని, హైదరాబాద్ నుండి జనగామ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌లతో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర ఈనెల 26న మహబూబాబాద్ పట్టణానికి రావడం జరుగుతుందని, ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, డాక్టర్ కె.నారాయణముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమాల జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై తెలంగాణ విభజన, కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై ప్రతీ ఒక్కరు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, సీపీఐ నాయకులు కాసు సాయి చరణ్,గుండెల కొమరయ్య,మాలోత్ మంజ్య నాయక్, మేడి సుధాకర్, చొప్పరి వెంకటయ్య, మంగి ఉప్పలయ్య, భూక్య చక్రు, దాసరి వెంకన్న, పేర్నం వెంకన్న, వాంకుడోతు సోమ్లా, బాలా చారి, జూకంటి రవి పాల్గొన్నారు.


గ్రామ అభివృద్ధే ధ్యేయం : సర్పంచ్



నవతెలంగాణ-కేసముద్రం

మండలంలోని పిక్లా తండా గ్రామపంచాయతీ మూడవ వార్డు పరిధిలో సర్పంచ్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్‌లు గురువారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ధ్యేయమని సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షలు మంజూరి చేసిన ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు బాలాజీ, బానోత్ కళ్యాణి-శంకర్, లాకు, గుగులోత్ విజయ-శంకర్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వాగ్యానాయక్, లచ్చు, వీరన్న, రమేష్, తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో జిల్లాకు భారీగా పంట నష్టం



నవతెలంగాణ-పెద్దవంగర

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా మహబూబాబాద్ జిల్లాకు భారీగా పంట నష్టం వాటిల్లింది. వ్యవసాయ పంటలతో పాటుగా, పశువుల మృత్యువాత, పలు చోట్ల నివాస ఇండ్లు ధ్వంసమయ్యాయి. జిల్లాలో 78.9 ఎంఎం వర్షపాతం నమోదయింది. వార్షిక వర్షపాతం 946.6 ఎంఎం నమోదు కాగా, మొత్తం పంట నష్టం 21,408 ఎకరాల్లో సంభవించింది. కాగా 9,138 మంది రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయి. జిల్లాలో 2,75,910 ఎకరాల సాగు నమోదు కాగా, వడగండ్ల వర్షానికి రైతుల పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అత్యధికంగా పెద్దవంగర, తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట, నెల్లికుదురు, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, మహబూబాబాద్ మండలాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పంట నష్టాలను గుర్తించడానికి జిల్లా వ్యాప్తంగా 84 మంది సభ్యులతో, 28 టీంలుగా ఏర్పడి సర్వే చేస్తున్నారు. విపత్తు నిర్వాణ కోసం 728894736 జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. మొక్కజొన్న, వరి, మామిడి, మిర్చి, పుచ్చకాయ, కూరగాయలు, జొన్న, పెసర, బొబ్బర్లు, మినుముల పంటలు 21,408 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు గుర్తించారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి : జాటోత్ చిన్న సోమ్లు నాయక్ (సర్పంచ్ తండా- పెద్దవంగర)



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయాం. తనకున్న 3 ఎకరాల్లో మిర్చి, 5 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాం. పంట చేతికి వచ్చిన సమయంలో వడగండ్ల వానతో 8 ఎకరాల్లో పంట దెబ్బతింది. పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యాం, ప్రభుత్వం ఆదుకోవాలి.

నష్టపరిహారం చెల్లించాలి : జాటోత్ సోమన్న నాయక్ (సర్పంచ్ తండా- పెద్దవంగర)



పెట్టుబడికి లేక అప్పు తెచ్చి 2 ఎకరాల్లో మిర్చి సాగు చేశా. వడగండ్ల వానతో పంట పూర్తిగా దెబ్బతింది. గతేడాది నాలుగు లక్షల రాబడి రాగా, ఈ ఏడాది పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు కూడా తీరేలా లేదు. ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలి.

నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంట లు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం అందించాలి అని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో ఏ.వోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అకాల వర్షం, ఈదురుగాలులు జిల్లా రైతులను అతలాకుతలం చేసిందన్నారు. పంట చేతికందే సమయంలో రైతులకు తీరని నష్టాన్ని మిగిలించిందని తెలిపారు. అప్పుసప్పు చేసి పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అకాల వడగండ్ల వర్షంతో జిల్లాలో మామిడికాయలు నేలరాలగా వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు కూడా నేలమట్టమయ్యాయని అన్నారు. గత ఏడాది తెగుళ్లతో సతమతమై కోలుకుంటున్న రైతులకు అకాల వర్షం గోరుచుట్టుపై రోకటి పోటులా మారిందన్నారు. ఒక్క రైతు ఎకరానికి లక్ష రూపాయల కంటే ఎక్కువగానే పెట్టుబడి పెట్టారన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జిల్లా వ్యాప్తంగా పంటల పరిశీలనకు ప్రత్యేక టీమ్‌ను పంపి పంటల నష్టాన్ని అంచనావేసి జరిగిన పంటలనష్టంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపించాలని కోరారు.

పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, నాయకులు మంగ బీరయ్య, పోత్కనూరి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూరు



గుడుంబా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని మడిపల్లి శివారు పెళ్లి గుండ్ల తండాకు చెందిన లావుడియా శీను తన హీరో హెూండా స్పెండర్ ప్లస్ బండి పై ఆరు లీటర్ల నాటు సారాయి రవాణా చేయుచుండగా అతనిని అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనం, ఆరు లీటర్ల సారాను సీజ్ చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సారా అమ్మడం రవాణా చేయడం, కొనడం నేరమని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధినేతలు వస్తున్నారంటే ముందస్తు, అక్రమ అరెస్టులు చేయాల్సిందేనా..?











నవతెలంగాణ-బయ్యారం

కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్ ఏ జిల్లా పర్యటనకు వచ్చినా ఒక రోజు ముందుగానే విపక్ష నాయకులను పోలీసులు అదుపులో తీసుకొని నిర్బంధించడం ఏరకమైన ప్రజాస్వామ్యమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ముఖ్యమంత్రి లేదా మంత్రుల పర్యటన అడ్డుకుంటామని ఏ రాజకీయ పార్టీలు ప్రకటించకపోయినా విపక్షాల నాయకులను, కార్యకర్తలను 24 గంటల ముందే అరెస్టు చేసి స్టేషన్లలో నిర్బంధించడం అన్యాయమని ఆయన అన్నారు.గురువారం ముఖ్యమంత్రి మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో పంటల నష్టాన్ని పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే మదార్, బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దొడ్డి తిర్మలేశ్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఎం.మహేష్ కుమార్, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావులతో పాటు వివిధ పార్టీలకు చెందిన వందలాది మందిని ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్లలో నిర్బంధించారని, వారందరినీ తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే నాలుగు జిల్లాలలో ఇలాంటి ముందస్తు అరెస్టులు చేశారని ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని, ప్రజాస్వామ్యమా, నియంతృత్వమా అర్థం కావటం లేదని అన్నారు. రాజ్యాంగ హక్కులను, చట్టాలను కాలరాస్తూ ముందస్తు అరెస్టులకు పాల్పడడం కేసీఆర్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ముందస్తుఅరెస్టులకు పాల్పడకుండా న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ అసమర్థ పాలనను తీవ్రంగా ఖండించండి

మండలంలోని కాంగ్రెస్ నాయకులను దౌర్జన్యంగా ముందస్తు అరెస్టు చేసిన పోలీసుల పై మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడం చేతగాని దద్దమ్మలు ప్రశ్నించే గొంతుకులను ఇలా పోలీసుల చేత దౌర్జన్యంగా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వడగళ్ళ వానతో పంట నష్టం జరిగిన రైతులను ఆదుకుంటే కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, పంట నష్టం జరిగిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్టం ఇవ్వాలని కోరారు.

ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టులు

కేసముద్రంరూరల్ : సీఎం కేసీఆర్ పెద్దవంగర మండలానికి వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయినా వారిలో టీపీసీసీ మెంబర్ గుగులోత్ దస్రు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అయుబ్ ఖాన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకుడు ఎస్.ఎ.స్టాలిన్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, బీజేపీ కేసముద్రం మండల ప్రెసిడెంట్ పొదిల నర్సింహ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దారవత్ శోభన్ నాయక్, ప్రవేట్ స్కూల్ మేనేజిమెంట్ జోగు డాగయ్య, సీఐటీయూ మండల్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ. సలిమబేగం, కాంగ్రెస్ నాయకులు కొంతం కోటి, కత్తేరశాల శ్రీనివాస్, కనుకుల రాంబాబు, ఎస్కే పాషా ఉన్నారు.

సీపీఎం నాయకుల అక్రమ అరెస్టు ఖండించండి

మహబూబాబాద్ : అకాల వర్షాల మూలంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ యాత్ర సందర్భంగా సిపిఎం నాయకులు అక్రమ రెస్టు ఖండించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ సుర్ణప సోమయ్య అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో గురువారం తెల్లవారు జామున పోలీసులు సిపిఎం నాయకులు అరెస్ట్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ సమ్మెట రాజమౌళి పట్టణ కమిటీ కార్యదర్శి సీతారాం నాయక్ చీపిరి యాకయ్య బూర్గుల లక్ష్మణ్ ఉన్నారు.

సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు

గార్ల : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సియం కేసీఆర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు జిల్లా పర్యటన వచ్చిన సందర్భంగా మండలానికి చెందిన పలు పార్టీలు,విద్యార్థి సంఘం, వివిధ యూనియన్ల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి బయ్యారం పోలీసు స్టేషనులో నిర్బంధించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తు అరెస్టులు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. ముందస్తుగా అరెస్టయిన వారిలో బిజెపి పార్టీ జిల్లా,మండల నాయకులు రావూక విమల్ కుమార్ జైన్, జశ్వంత్ ఠాకూర్ ,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోవింద్,ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శిలు రమాదేవి, యం.రమణ, ఏఐఎస్ ఫ్, పిడిఎస్ యు జిల్లా నాయకులు యం.లోకేష్, యం.మహేష్,ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు వెంకన్న తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులతో నిరంకుశ పాలన

పెద్దవంగర : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అక్రమ అరెస్టులతో నిరంకుశ పాలన సాగిస్తున్నాడని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, కాంగ్రెస్ మండల నాయకుడు బానోత్ సీతారాం నాయక్, బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్ కుమార్ అన్నారు. మండలంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసులు అర్ధరాత్రి ముందస్తు అరెస్టులు చేసి, నరసింహులపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అక్రమ అరెస్టులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులతో ఎన్ని రోజులు పరిపాలన సాగిస్తారని ప్రశ్నించారు..? అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్తారన్నారని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోన సుధాకర్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తల్లారి సోమయ్య తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల్లో సమూల మార్పులు

మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చాయని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య అన్నారు. నేషనల్ పంచాయతీ పురస్కారాలు ప్రదానోత్సవంలో భాగంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పల్లెల్లో అభివృద్ధి పట్టాలెక్కితేనే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశ్యంతో, గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించడానికి, పల్లెప్రగతి పేరిట పల్లెల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఏకకాలంలో నిధులు అందిస్తూ ప్రగతి పథంలో నడిపిస్తున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. 9 అంశాలల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, ఎంపికైన పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధు లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో గణనీయమైన అభివృద్ధి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సంక్షేమ పథకాలతో గణనీయమైన అభివృద్ధి సాధ్యమైందని సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి అన్నారు. కేసముద్రం మండలం ధన్నసరి గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉండీ పనులు చేసే నాయకులు,గ్రామం అభివృద్ధి కోసం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే నిధులు నుండి దాదాపు 80 లక్షల నిధులు తెచ్చి గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు కృషి చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తీసుకోబోతున్న సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డికి గ్రామ ప్రజలు మా సర్పంచ్ మరేన్నో పదవులు పొంది, మా గ్రామను గంగదేవిపల్లి లాగా తీర్చిదిద్దాలి అని కోరుతున్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సరఫరా చేయాలి

కేవీపీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం

నవతెలంగాణ-లింగాలగణపురం

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంచినీటి సరఫరా చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కళ్లెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కెవిపిఎస్ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్లో నిర్మించి ఏండ్ల గడుస్తున్నప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు పంచకుండా అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ఇండ్లు లేని నిరుపేదలు డబల్ బెడ్రూంలో నివసిస్తుండగా మంచినీటి సరఫరా నిలిపివేయడం దురదృష్టకరమన్నారు. విద్యుత్ సరఫరాను కూడా తొలగించడం సరైన కాదన్నారు. ఇండ్లలో తలదాచుకుంటున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సింది పోయి వారి పట్ల మానవత్వం లేకుండా నీటి సరఫరా కరెంటును నిలుపుదల చేయడం, వారిని భయభ్రాంతులకు గురి చేయడము నీచమైన చర్యలని మండిపడ్డారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి నీటి సరఫరా, కరెంటును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన సిపిఎం మండల కార్యదర్శి కరుణాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని వర్గాలను ఇబ్బందులు పెడుతున్న కేసీఆర్ సర్కార్ : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సీఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రజలు తగిన సమయంలో తగిన విధంగా గుణపాఠం చెబుతారని మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలువురు నాయకులతో కలిసి మాట్లాడారు. టిఎస్ పిఎస్సీ ఆధ్వర్యంలో జరిగిన అన్ని పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయని, చైర్మెన్, కార్యదర్శిని విచారణ చేస్తే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీన్మార్ మల్లయ్య అరెస్ట్ లాంటి నాటకాలను ఆదుతోందని విమర్శించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి సంవత్సరాల తరబడి కష్టపడ్డ యువత ఆశలను నిర్వీర్యం చేస్తున్న ఘనత కెసిఆర్‌కు దక్కుతోందన్నారు. రైతులకు సంబంధించి అన్ని రకాల సబ్సీడీలను ఎత్తివేయారని ఆరోపించారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి భూకబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమకు సేవ చేసేందుకే ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారనే విషయాన్ని మర్చిపోయారన్నారు.

వర్గాలేవి లేవు.. ఉన్నదంతా కాంగ్రెస్సే

నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గాలంటూ ఏవి లేవని, ఉన్నదంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేనని చెప్పారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ద్వారానే తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని, తామిద్దరం ఒక్కటేనని పేర్కొన్నారు. నాయకులు ప్రజలను కలుసుకొని వారి కష్టసుఖాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రను చేపట్టారని, ఆ యాత్రకు కొనసాగింపుగా తాము కూడా స్థానికంగా హాత్ సే హాత్ పాదయాత్రను నిర్వహిస్తున్నామని, ఈనెల24న పట్టణంలో పాద యాత్రను నిర్వహించి చౌరస్తాలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి ధర్మ గోవర్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నర్సింగరావు, మోటె శ్రీనివాస్, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించి మీరే ఆదుకోవాలి

సీఎం కేసీఆర్‌కు రైతుల వేడుకోలు

నవతెలంగాణ-తొర్రూరు

మీ వల్లే... నీళ్ళు మీ వల్లే... కరెంటు మీ వల్లే... రైతు బంధు మీ వల్లే... రైతు బీమా మీ వల్లే... ఈ పంటలు మీ వల్లే... పంటల కొనుగోలు మీ వల్లే కావాలి... ఈ పంటల నష్ట పరిహారాలు అని గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పెద్దవంగర మండలం రెడ్డి కుంట తండాకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పలువురు రైతులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ మనమే మన ఖాజానాల కేలి.. ఎకరానికి రూ. 10వేలు నష్టపరిహారం ఇచ్చుకోవాలె...రైతులకు భరోసా నింపుతూ, ధైర్యం చెబుతూ... కెసిఆర్ నష్టపోయిన పంటలను పరిశీలించారు. సార్, మీ వల్లే... నీళ్ళ వచ్చినయి. మీ వల్లే... ఈ 24 గంటల కరెంటు వస్తుంది. మీ వల్లే...మాకు రైతు బంధుపడ్తాంది. మీ వల్లే... రైతు బీమా వస్తాంది. మీ వల్లే... ఇన్ని ఈ పంటలన్నీ పండుతానయి. చివరకి మీ వల్లే... పంటల కొనుగోలు జరుగుతాంది. లేకపోతే రాష్ట్రంల రైతు దిక్కుమాలిన చావే దిక్కయ్యేది. సార్, ఇగ మీ వల్లే గీ పంటల నష్టాల పరిహాలు కూడా ఇయ్యాలె... అంటూ పలువురు రైతులు సిఎం కెసిఆర్‌కు విన్నవించుకున్నారు. దానికి ప్రతిగా రైతులకు కుశల ప్రశ్నలు వేసి, ఏం పేరు? ఎంత వేసినవు. పెట్టుబడి ఎంతైంది? నష్టం ఎంత జరిగింది? అంటూ ఆరా తీసిన సీఎం కెసిఆర్... ఆ దిక్కుమాలిన కేంద్ర ప్రభుత్వం ఏకానా ఇవ్వదు మనకు.. మనమే మన ఖాజానాల కేలి.. ఎకరానికి రూ.10వేలు ఇచ్చుకోవాలె. మూడు వేలే ఇస్తరు. కానీ మీకు నష్టం ఎక్కువ జరిగింది కాబట్టి, ఎకరాకు 10వేలు ఇస్తం. అది కూడా వెంటనే అందేటట్లు చేస్త. ఇమీడియట్‌గా అధికారులకు చెబుతా.మీరు మాత్రం అధైర్య పడొద్దు, ధైర్యంగా ఉండండి.ఈపంటలు సరే, వచ్చే పంటల గురించి ఆలోచించండి. అంటూ సీఎం కెసిఆర్ పంటలు నష్టపోయిన రైతులకు మనోధైర్యాన్ని నింపారు. నేనున్నాననే భరోసానిచ్చారు. మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలోని రెడ్డి కుంట తండా, పోచారం, వడ్డే కొత్తపల్లి, బొమ్మకల్ రెవిన్యూ గ్రామాల్లో నష్టపోయిన పంటలను సిఎం పరిశీలించారు.

గంటల్లోనే పరిహారం జీవో జారీ

పంట నష్టాల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎటువంటి ఆర్భాటాలు లేకుండా, అత్యంత నిరాడంబరంగా ప్రవర్తించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తన పర్యటన ఖమ్మం, వరంగల్, కరీంనగర్ మూడు ఉమ్మడి జిల్లాల మీదుగా జరిగింది. ఎక్కడా భోజనం, టీ, స్నాక్స్ వంటి విరామాలకు తావివ్వలేదు. తన బిజీ షెడ్యూల్‌లో కొద్దిపాటి విరామాన్ని కల్పించుకునితాను ప్రయాణించిన బస్సులోనే మిగతా మంత్రులు, వెంట వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసే తిన్నారు.ఈ సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయంగా సీఎంకి, మంత్రులు, అధికారులందరికీ వడ్డించారు. అలాగే నేరుగా వీలైనంత రాజకీయాంశాలు తగ్గించేసి, నేరుగా రైతులతోనే మాట్లాడి, వేదికల వద్ద రైతులనుద్దేశించి పరిమితంగా, సూటిగా పరిహారానికి సంబంధించి మాత్రమే ప్రసంగించారు. దీంతో సీఎం సభలు అంటే చాలు సహజంగా ఉండే హంగు, ఆర్భాటాలు, హడావుడి ఎక్కడా కనిపించలేదు.

మొత్తానికి సిఎం హైదరాబాద్ చేరేలోగానే ఎకరానికి రూ.10వేల పంటల నష్ట పరిహారానికి సంబంధించిన జీవోని జారీ చేయించారు. ఇచ్చిన మాటను నిలుపుకుంటూ, గంటల్లోనే జీవో జారీ చేయడంతో పంటలు నష్టపోయిన రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లవిరిస్తున్నాయి.









సుభాష్‌కు పీహెచ్‌డీ డిగ్రీ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలోని సోషల్ వర్క్ విభాగంలో రోజువారి అధ్యాపకునిగా పనిచేస్తున్న కే.సుభాష్‌కు ఓయూ డాక్టర్ డిగ్రీ ని ప్రకటించింది. సుభాష్ తన పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం 'ది రోల్ ఆఫ్ ఇందిరా కాంతి పథకం ఇందా డెవలప్‌మెంట్ ఆఫ్ క్వాలిటీ లైఫ్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబులిటీ ఏ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్టిక్ ఆఫ్ తెలంగాణ' అనే అంశంపై ఓయూ సోషల్ వర్క్ విభాగం విశ్రాంతి ఆచార్యులు అన్నా ఆనంద్ రాజ్ పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ డిగ్రీ ని ప్రకటించింది. డాక్టర్ డిగ్రీ సాధించిన సుభాష్ ను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, విభాగం ఆచార్యులు టి.రమేష్, శ్రీనివాస్ ఐలయ్య, స్వర్ణలత తదితరులు అభినందించారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరాఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావును ఆయ న సొంత నివాసంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావుతో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగుకుమార్, నాయకులు గోనె సంపత్ తదితరులు ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రిని మ ర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండలోని చారిత్రక మెట్టుగుట్టపై గల మెట్టురా మలింగేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి పర్వ దినం సందర్భంగా నిర్వహించు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎ మ్మెల్యే అరూరి రమేష్ ఆవిష్కరించారు. 30న నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వ హణాధికారి శేషు భారతి, ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, అర్చకులు రాగిచెడు అభిలాష్ శర్మ, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్ ధర్మకర్తలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సర్వే చేపట్టాలి

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో ఇటీవల వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, కర్బుజా , పుచ్చ, ఇతర కూరగాయల పంటలకు తీవ్ర నష్టం జరిగినది ఇప్పటివరకు అధికారులు ఎవరూ కూడా సర్వే చేయకపోవడం ప్రజా ప్రతినిధులు సైతం కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి నష్టపరిహారంగా రూ.10వేలు ఇస్తామనడం ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.30 వేల పెట్టుబడి పెడితే పదివేలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలలోకి వెళ్లి రైతుల వారిగా పంట నష్టాలను గుర్తించి సక్రమంగా అధికారులకు నివేదికలను అందించాలని ఆయన అన్నారు.

దెబ్బతిన్న పంటల నమోదు

నవతెలంగాణ-సంగెం



మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటచేలను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి, నమోదు కార్యక్రమం చేపట్టారు. గురువారం మండలంలోని కాపులకనపర్తి, తీగరాజుపల్లి, గవిచర్ల, కుంటపల్లి, సంగెం, మొండ్రాయి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతుల పేర్లను నమోదుకు సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చట్లయాకయ్య, ఏఈవోలు రాజేందర్, గీత, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన సుధగాని రమేష్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా గురువారం గ్రామానికి చెందిన వికెపి యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.7400లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరం అన్నారు. వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి వికెపి యూత్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కొనుకటి మహేందర్, ఉపాధ్యక్షుడు మంద రాజు, కోశాధికారి ఎసిరెడ్డి అనిల్, సభ్యులు చీకటి హరీష్, కొనుకటి మహేందర్, రాజు, మునెందర్, రాకేష్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలను ప్రకటించింది. మండల పరిధిలోని మొత్తం 3 యూనిట్లకు గాను 35మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీపీ కేతపాక సునితరాజు, ఎంపీడీవో రామ క్రిష్ణ తెలిపారు. ఒక్కో యూనిట్‌కు రూ.1లక్ష చొప్పున రెండు యూనిట్లు, రూ.2 లక్షలకు సంబంధించి మరో యూనిట్ కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గురువారం మూడు యూనిట్ల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలో 35 మంది అభ్యర్థులు హాజరుకాగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు.

అనాథ విద్యార్థులకు ఎస్ఆర్ఎంఎఫ్ చేయూత



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నంది గామ, రంగాపురం ఉన్నత పా ఠశాలలో తండ్రులను కోల్పో యి తల్లుల పెంపకంలో ప్రభు త్వ పాఠశాలలో చదువుతున్న ఆడపిల్లలకు గురువారం ఎస్ ఆర్ఎం ఫౌండేషన్ అధ్యక్షుడు, మహర్షి గోశాల చింతగట్టు భీ మవరం నిర్వాహకులు సజ్జన రమేష్ వారి తల్లిదండ్రులైన సాయమ్మ రాజలింగం జ్ఞాపకార్థం ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఐదుగురికి ఆర్థిక సహాయాన్ని అందించారని ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ రెడ్డి తెలిపారు. ఇలా అందించే ఆదరణ, చేయూత పేద విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దుతుందని, మీరిచ్చిన చేయూత మరింతమంది పేద విద్యార్థులకు దారి చూపుతోందని, ఇంకొంతమంది దాతలకి ప్రేరణ కావాలని ఎస్ఎంసి చైర్మన్ శంకర్, మన ఊరు మనబడి నిర్వాహకులు నాగులగానినాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బందం ఎస్ ఆర్ ఎం ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ మరమ్మతు పనులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో విద్యుత్ తీగల కింద ఏపుగా పెరిగిన చెట్లను గురువారం విద్యుత్ సిబ్బంది నరికి వేశారు. రాబోయే వర్షకాలాన్ని దష్టిలో పెట్టుకొని, గాలి దుమారాలకు విద్యుత్తు అంతరాయం కలగకుండా గ్రామంలోని ఒకటి, రెండవ వార్డులలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను తొలగించారు. ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రక్కనే ఉన్న పెద్ద వక్షం కొమ్మలు గాలి దుమారం వీచినప్పుడు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడి ఇప్పటికే మూడుసార్లు ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. దీన్ని దష్టిలో పెట్టుకొని సిబ్బందితో చెట్ల కొమ్మలను తొలగించారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న బంపర్లను సరి చేశారు. మరమ్మతు పనులను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సంతోష్, జేఎల్‌ఎం విష్ణు, హెల్పర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



డబ్బుతో ఎన్నికలను ఖూనీ చేస్తున్నారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ-హనుమకొండ

దేశంలో ఎన్నికలు డబ్బుతో ముడిపడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పరితపించే సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించి భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో స్వతంత్రం వచ్చి అనేక దశాబ్దాలు గడుస్తున్నా దరిద్రంలో కోట్లాదిమంది ఇప్పటికి విద్యా వైద్యం కూడు, నీడ ఉపాధి అందక రెండు పూటల భోజనం అందలేని స్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.హనుమకొండలోని బాలసముద్రం సిపిఐ కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు మోత లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో గత అనేక సంవత్సరాలుగా పేదల ఇళ్ల స్థలాలు లేక ఇండ్లు ప్రభుత్వం కట్టించక ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో పేదలకు డబల్ బెడ్ రూములు కట్టించి ఇస్తామని చెప్పి 9ఏళ్ల గడుస్తున్నా వేలాదిమంది సిపిఐ పార్టీ చేసే భూ పోరాటంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని జీవిస్తావున్నారు జీవో 58 ప్రకారం ఇస్తామని ప్రభుత్వం చెప్పింది వెంటనే పేదలను గుర్తించి ఇళ్లస్థలాలతోపాటు రూ.5లక్షలతో డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

కేంద్రంరాష్ట్ర విభజన హామీలు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ములుగులో గిరిజన యూనివర్సిటీ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను అమలు చేస్తామని హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతను ఆదుకోవాలని ఈనెల 25 నుంచి ఏప్రిల్ 5 వరకు సాగే.. పోరు జాతాను జయప్రదం చేయాలని వారు ప్రజలను కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, జిల్లా కార్యకసభ్యులు మంద సదాలక్ష్మి, దుప్పట్ సాంబయ్య, మెట్టి శ్యాంసుందర్‌రెడ్డి, బొట్ల ప్రభాకర్ వేఐ యూసుఫ్, దోమ రాకేష్, దాసు రవీందర్, మదన తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులకు సన్మానం



నవతెలంగాణ-ఖానాపురం

జాతీయ అవార్డులు 2021-22 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచి అధిక మార్కులు సాధించిన పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శి లకు, ఎంపీటీసీలకు ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమనవాని చేతుల మీదుగా అవార్డు అందజేసి, శాలువా కప్పి సన్మానిం చారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా 9 విభాగాల్లో మండలంలోని 20గ్రామపంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డుల కోసం పోటీలో పాల్గొన్నాయని అన్నారు. మండలం నుండి కేవలం 14 గ్రామపంచాయతీలు మాత్రమే ఉత్తమ ప్రతిభను కనబరిచి అధిక మార్కులు సాధించి అవార్డులు పొందాయని తెలిపారు. మిగిలిన ఆరు గ్రామపంచాయతీలో నిరాశ చెందకుండా మరల ప్రయత్నం చేయాలని కోరారు. ఒక్కొక్క విభాగానికి వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి, రెండవ, మూడవ స్థానాలలో ఎక్కువ మార్కులు పొందిన గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేశారు. ప్రతి విభాగానికి మూడు అవార్డుల చొప్పున మొత్తం 27 అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. జాతీయ పంచాయతీల అవార్డుల ప్రక్రియ ఎవరి ప్రోబలంతోనో, రాజకీయ కోణంలోనూ ఆలోచించి ఎన్నిక చేయలేదని, జాతీయఅవార్డుల ప్రక్రియ మొత్తం ఆన్లైన్ ద్వారానే జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ అవార్డులు పొందడానికి కషిచేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, మండల పంచాయతీ అధికారిని, విభాగాల స్పెషల్ ఆఫీసర్లను, సాంకేతికంగా సహకరించిన ఆపరేటర్లను సత్కరించారు. అనంతరం అవార్డులు పొందిన పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తమ ప్రతిభను గుర్తించి అవార్డులు అందజేసి, సత్కరించినందుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పద్మిరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అటెండర్లు చంద్రమౌళి, రమేష్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ ఇలా.. అక్కడ అలా...

నవతెలంగాణ-శాయంపేట





ప్రతీ ఇంట్లో వినియోగించే వ్యర్థ పదార్థాలను తడి, పొడి చెత్తగా వేరువేరుగా సేకరించి, తడి చెత్తను వానపాములతో కలిపి ఎరువులను తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్‌యార్డుల నిర్మాణం చేపట్టింది. కొన్ని గ్రామా ల్లో డంపింగ్ యార్డులు వినియోగి స్తుండగా, మరికొన్ని గ్రామాలలో నిరుపయోగంగా మారాయి. శాయంపేట గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ ఇప్పటికీ వినియోగం లేకపోవడంతో మందు బాబులకు అడ్డగా మారిపోయింది. గ్రామంలో సేకరించిన చెత్తను నల్లగుంట శివారులో డంపింగ్ చేస్తున్నారు. మండలంలోని నేరేడుపల్లిలో నిర్మించిన డంపింగ్‌యార్డులో తడిచెత్తలో వానపాములు (ఎర్రలు) మిశ్రమంతో కలిపి 45 రోజుల తదనంతరం ఎరువు తయారు చేసి, ఆ ఎరువును పల్లెప్రకృతి వనం, గ్రామ నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్ లో పెట్టిన మొక్కలకు ఎరువును వినియోగిస్తున్నారు. దీంతో మొక్కలు ఏపుగా పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వం ప్రతీ గ్రామంలో డంపింగ్ యార్డుల నిర్మాణం చేపడుతున్న, కొన్నిగ్రామాల్లో సక్రమంగా వినియోగించడం, మరికొన్ని గ్రామాల్లో ఉపయోగంలోకి లేకపోవడంతో నిధులు వృథాఅవుతున్నాయని ప్రజలు చర్చించుకో వడం గమనార్హం.అధికారులు స్పందించి ప్రభుత్వ ధనం వృథాకాకుం డాచూడాలని, డంపింగ్ యార్డులను ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

జీపీ నేషనల్ అవార్డ్సులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వేలేరు



దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత వికాస్ పురస్కార్ 2021-22 నేషనల్ అవార్డ్స్ ను ఎంపిపి కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన మండల కేంద్రం వేలేరులోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ డాక్టర్ టి.రాజయ్య పాల్గొని విజేతలైన గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథక లబ్దిదారులకు 11 మందికి చెక్కులను, 58జీవోప్రకారం ఒక లబ్దిదారునికి ఇండ్లపట్టాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివద్ధి పనులను ఎప్పటికప్పుడు ఫోటోలు తీసి కార్యదర్శులు వెబ్సైట్లో అప్లోడ్ చేసినందుకుగాను ఆయా గ్రామ పంచాయతీలు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ అవార్డులలో 9 థీములలో అత్యధికంగా పీచర గ్రామం తొమ్మిది , శాలపల్లి 8 ,మల్లికుదుర్ల 4 , కన్నారం, కమ్మరిపేట, చింతలతండా,వేలేరు ఒక్కొక్క థీము లో అవార్డును ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు అందుకున్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులైన 11 మందికి చెక్కులను పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 58, 59 జీవో ప్రకారం మోకినపల్లి స్వరూప - సదయ్య దంపతులకు ఇంటిస్థల పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంగోత్ సంపత్, ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బత్తుల జ్యోతి, బాల్లె వెంకటేశ్వర్లు, తహశీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో జవహార్‌రెడ్డి,ఎంపీఓ విమల, ఎస్ఐ హరిత, సర్పంచులు రవీందర్,మోహన్, రమేష్,రాంచెందర్, ఉప సర్పంచ్‌లు సురేష్, శ్రీధర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింగరావు, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

ఈ అమ్మ ఎందరికో ఆదర్శం..



నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యోగం రాలేదని, పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని, అప్పుల బాధతో , తల్లిదండ్రులు మందలించారని ఇలా అనేక చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు ఈ అమ్మ ఆదర్శం. 14 సంవత్సరాల వయసులో పెళ్లి జరిగింది. నలుగురు కొడుకులు, నలుగురికి నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుర్లలో ఒక కూతురు, ఇద్దరు అల్లుళ్ళతో పాటు తనకు తోడుగా ఉన్న భర్త కూడా వివిధ కారణాలతో దురదృష్టవశాత్తు మరణించారు. అయినా అక్షర జ్ఞానం కూడా లేని ఆమె పిరికిదానిలా ఆత్మహత్య చేసుకోలేదు. విధితో పోరాడుతోంది...

ఈమె పేరు మాలోతు రాణి వయసు 65 సంవత్సరాలు అడ్డబట్ట తండా (అమీనాబాద్) గ్రామం మండలం చిన్నారావు పేట జిల్లా వరంగల్ 14 సంవత్సరాలకే రాజు అనే అతనితో పెళ్లి జరిగింది. నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుర్లు. కానీ దురదృష్టవశాత్తు భర్త నలుగురు కొడుకులు ఒక బిడ్డ వివిధ కారణాలతో మరణించినా మొక్క వోని ధైర్యంతో రోజంతా కష్టపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. నలుగురు కొడుకుల్లో మొదటి కొడుకు సంవత్సరం వయసులోనే పసకలతో చనిపోయాడు, రెండవ కొడుకు 14 సంవత్సరాల వయసులో గుండె జబ్బుతో మరణించాడు. మూడవ కొడుకు పెళ్లయిన తర్వాత 25 ఏళ్ల వయసులో లివర్ పాడవడంతో చనిపోయాడు. ఇక నాలుగవ కొడుకు పెళ్లి అయిన తర్వాత అత్తమామలు తిట్టడంతో విషంతాగి చనిపోయాడు. పెద్ద కొడుకు కూతురు మనమరాలు ఆరోగ్యం బాలేక పోవడంతో తనకున్న రెండు ఎకరాల్లో ఎకరం అమ్మి ఆమెకు చికిత్స చేయించింది. ఇక ఆమె పెళ్లికి ఉన్న ఎకరం అమ్మి ఆమెకు పెళ్లి చేసింది.నలుగురు కొడుకులు చనిపోయిన తర్వాత భర్త కూడా అనారోగ్యంతో కన్నుమూశాడు.

ఇక ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురు పెళ్లయిన తర్వాత భర్త తిట్టడంతో ఉరి వేసుకొని మరణించింది. పెద్ద అల్లుడు కూడా చనిపోయాడు. చిన్న అల్లుడు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వితంతురాలైన ఒక్కగానొక్క వితంతురాలైన కూతురుతోనే ఉంటూ జీవితం వెల్లదిస్తుంది. 65 ఏళ్ల వయస్సు లోను ఇప్పటికి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ,11 నుండి 3 గంటల వరకు హనుమకొండ అదాలత్ కోర్టు ముందు , తిరిగి నాలుగు గంటల నుండి రాత్రి 8గంటల వరకు పబ్లిక్ గార్డెన్ ముందు సాక్స్ లు, కర్చీఫ్‌లు అమ్ముకుంటూ అంటే దాదాపు రోజంతా కష్టపడుతూ ఉంటుంది. ఇలా అమ్మగా వచ్చిన డబ్బుతో మీకు సరిపోతుందా అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆసరాపెన్షన్ తనకు 2000 తన కూతురికి 2000 వస్తున్నా యని వాటితో పాటు ఇలా అమ్ముకుంటూ జీవితం వెళ్లడిస్తున్నానని కన్నీళ్ల పె ట్టుకుంది.

తనకు తన కూతురికి ఉండడానికి ఇల్లు కూడా లేదని చిన్న రేకుల షెడ్డులో కిరాయికి ఉంటున్నామని ఏమీ లేని నాకు ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పించాలని లేదా ఎవరైనా దాతలు తనను ఆదుకోవాలని చేతు లు జోడించి వేడుకుంటుంది.

తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్ అనైతికం

నవతెలంగాణ-రాయపర్తి



ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అక్రమ అరెస్ట్ చేయడం అనైతికం అని తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు గాడపెల్లి యాకన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలో మల్లన్న అరెస్టును ఖండిస్తూ వివిధ పార్టీ నాయకులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం చేయడం హేయమైన చర్య అన్నారు. తప్పులను వేలెత్తిచూపెట్టే వారిపై ప్రభుత్వం కక్ష కట్టి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వ పోకడను తూర్పారపట్టె మల్లన్నను జైల్లో పెట్టడం నియంత పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజలు అని గమనిస్తున్నారని సరైన సమయంలో బుద్ధి చేపడ్డానికి సిద్ధమౌతున్నారు అని తెలిపారు. మల్లన్నను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో న్యు డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, గబ్బెట బాబు, అయిత సాంబయ్య, చిర్ర ఎల్లయ్య వశపాక రాజు, గాడిపెల్లి సారయ్య, తీన్మార్ మల్లన్న టీం మండల ప్రధాన కార్యదర్శి అంబేడ్కర్, తదితరులు పాల్గొన్నారు.

బలిదాన్ దివస్ సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-హన్మకొండ



ఏబీవీపీ హనుమకొం డ జిల్లా ఆధ్వర్యంలో గురువారం బలిదాన్ దివాస్ సందర్భంగా కాకతీయ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమాన్ని జిల్లా కన్వీనర్ అయితే నిఖిల్ అమరవీరులకి పూలమాలవేసి ప్రారంభించారు నిఖిల్ మాట్లాడుతూ ఈ దేశం వీరులనుస్మరించుకుంటూ మనం ఇంకెన్నో రంగాల్లో ముందుకు కొనసాగాలని యువతను కోరాడు. అదేవిధంగా బలిదాన్ దివాస్ సందర్భంగా వారి చరిత్రను యువతకు తెలియజేశారు. బలిదాన్ దివాస్ సందర్భంగా నగరంలోని పలు కళాశాల నుండి విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి తోట లవన్, రాష్ట్ర కార్య సమితి స భ్యులు కుంట హర్షవర్ధన్, వరంగల్ మహానగర కార్యదర్శి సుజిత్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నమిత, అరుణ్ , జోనల్ ఇంఛార్జి మనోజ్, శ్రవణ్, హరి, ఆశిష్, రోహిత్ , సాకేత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ యువతకు శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలోని మైనార్టీ యువత కు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో శిక్షణ గూర్చి తెలుపుతూ తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ట్రైనింగ్ ఎంప్లాయ్‌మెంట్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ పథకం కింద ఉద్దేశించిన, ఆసక్తిగల, విద్యావంతులైన ,నిరుద్యోగ మైనారిటీ యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని అన్నారు. 90 రోజులపాటు శిక్షణ ఉంటుంది. బిపివో వాయిస్, నాన్ వాయిస్ విద్యార్హత ఎస్ఎస్‌సీ, ఇంటర్, అకౌంట్ అసిస్టెంట్ టాలీ విద్యార్హత ఇంటర్ నుంచి డిగ్రీ ఈ శిక్షణ జిల్లాల్లో ట్రైనింగ్ పార్టనర్ జ్ఞాన సుధా కంప్యూటర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో మార్చి31 నుండి కోర్సులు ప్రారంభించబడతాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 29నుండి కలెక్టరేట్‌లోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను పొందాన్నారు. వివరాలకు 9989455556 లో సంప్రదించాలన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-కాశిబుగ్గ



పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షోత్సవాల సందర్భంగా గురువారం మూడవ డివిజన్ ఆరేపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ విశ్వజ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం కొర్రలు, సామలు, అరికలు, ఊదలు, అండు కొర్రలు, మినుములు ఈ ఆరు ధాన్యాలను తప్పక మూలహారంగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రాధా, ప్రాజెక్ట్ అధికారి, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, బలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని తక్కలపాడు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ కాగితాల శంకర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని అందరూ వినియోగించుకోవాలని అన్నారు .కంటి వ్యాధులు ఉన్న వారు పరీక్ష చేయించుకుని లోపాలు ఉన్నవారికి కంటి అద్దాలతో పాటు అవసరం ఉన్నవారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి రాజేందర్, సూపర్వైజర్ శ్రీకాంత్, ఆశ వర్కర్లు ,ఆసుపత్రి సిబ్బంది , పంచాయతీ కార్యదర్శి మనిదీప్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన పల్లె పల్లెకు కంటి వెలుగు కార్యక్రమం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నడికూడ మండల జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, మండల అధ్యక్షులు దూరిశెట్టి చందు, సీనియర్ నాయకులు పాడి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాసబోయిన కొమురయ్య, ఉపసర్పంచ్ ధర్మారావు, ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగుర్ల రాజవీర్, యూత్ అధ్యక్షులు లోన సతీష్, మాజీ ఎంపీటీసీ కోడెపాక సమ్మయ్య, అలాగే ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : ఎల్గూర్ రంగంపేట్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోతుల ప్రభాకర్,ఎంపీటీసీ పద్మశ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేసీఆర్ కళల గన్న తెలంగాణలో ప్రతి ఒక్కరికి కంటివెలుగు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకున్నదన్నారు.18 సంవత్సరాలు నిండిన పౌరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు."సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' కండ్లు అనేవి మనకు దేవుడిచ్చిన అపురూపమైన నిధి. వాటిని జాగ్రత్తగా చూసుకోవడం మన విధి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోనాల కుమురయ్య, నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ శాబోతు శ్రీనివాస్,మాజీ సొసైటీ డైరెక్టర్ సాంబరాజు అజయ్, రమేశ్ బాబు బందెల, వార్డు మెంబర్లు ప్రేమ, రాములు, పూల రమేష్,ఎల్లమ్మ ఉప్పలయ్య,మండల కంటివెలుగు ప్రత్యేక వైద్యబృందం, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ




నవతెలంగాణ-కొత్తగూడ

మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నూతనంగా చేపట్టడం సంతోషదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.దివ్య అన్నారు. గురువారం మండలంలోని వేలుబెల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 36 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి తరగతి గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి, ఉప సర్పంచ్ ఉల్లెంగుల సురేష్, ఎస్ఎంసి చైర్మన్ అల్లాడి రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చనపేట మండల్ కొడవటూర్‌లో గంగం మధుసూధన్ రెడ్డి జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గంగం సుగుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 29 టీంలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ టోర్నీ మొదటి విజేతకు 15,116, రెండవ విజేతకు 7,516 రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగం సుమన్ రెడ్డి, శ్రీకాంత్, బాబు, జలంధర్, శివప్రసాద్‌రెడ్డి, చింటూ, రఘు, సంపత్, బాలకృష్ణ, గణేష్, చిరంజీవి, పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ సందర్శించిన పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యార్థుల విశిష్ట ప్రతిభను గ్లోబల్ ఛాంపియన్స్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న 5ఈ చాంపియన్ ప్రొఫైల్ సంస్థ, మరో వినూత్న కార్యక్రమం చేపట్టింది. గురువారం మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌ను పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల సందర్శనను కల్పించటం, విద్యార్థులకు కార్యాలయాలలోని ప్రాక్టికల్ అంశాలు ప్రత్యక్షంగా వీక్షింపజేసి సబ్జెక్ట్ పై అవగాహన పెంచడం కోసం లింగాలఘనపురం పోలీస్ స్టేషన్ సందర్శనకు 5ఈ ఫౌండర్ కేశిపెద్ది నర్సింహరాజు, ఎస్ఐ ప్రవీణ్ లేఖ వ్రాయటం జరిగింది. ఈ మేరకు 23 మార్చిన విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ సందర్శనకు అవకాశం కల్పించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను సందర్శించి ఓదార్చి పరామర్శించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మురళి నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఇస్మాయిల్, నైనాల గ్రామంలో తోట వీరయ్య, గాచికల్ గ్రామంలో గుగులోతు దేవేందర్, నాగారం గ్రామంలో గుండ్ల వెంకన్న, ఎర్రబెల్లి గూడెం గ్రామంలో పల్లె వెంకన్న కుటుంబాలను సందర్శించి మృతి చెందిన కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏదేళ్ల యాదవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భైరవ అశోక్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మొనేందర్, నాయకులు లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్,శ్రీపాల్‌రెడ్డి,యాకసాయిలు, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పల్లె యాకయ్య, డైరీ శ్రీనివాస్, కిషన్ రావు, రత్నపురి యాకయ్య, పెరుమాళ్ళ మల్లేష్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో జర్నలిస్టులకు చిన్నచూపు

నవతెలంగాణ-పెద్దవంగర

సీఎంపర్యటన నేపథ్యంలో జర్నలిస్టులకు తొలుత పోలీసులు అనుమతి నిరాకరించారు. మీడియా ప్రతినిధులకు అనుమతి లేదని పంపించలేదు. దీంతో కిలోమీటర్ దూరంలోనే జర్నలిస్టుల వాహనాలను నిలిపివేశారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని జర్నలిస్టులను సభాస్థలికి అనుమతించారు. ప్రోగ్రాం కవరేజ్ కోసం జర్నలిస్టులు కాలినడకన సభస్థలికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితోనే రోడ్లు : సర్పంచ్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ కృషితోనే గ్రామీణ రోడ్ల అభివృద్ధి జరుగుతుందని మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామ సర్పంచ్ జీనక మణి ఇద్దయ్య అన్నారు. గురువారం ఆమె మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి నిధుల నుండి సుమారు రూ. 20లక్షలతో మంజూరైన సిసి రోడ్ల పనులను స్థానిక వార్డు మెంబర్లతో కలిసి ప్రారంభించారు. మహబూబాబాద్ టు మరిపెడ 365 జాతీయ రహదారి రోడ్డు నుండి మోహన్ రావు మిల్లు వరకు 500 మీటర్లు సిసి రోడ్ పనులు ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ రోడ్డు రాకతో హెల్త్ సబ్ సెంటర్ వరకు, అట్లాగే ముత్యాలమ్మ గుడి, రోడ్డు పనులు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్,ఎంపీటీసీ బానోతు బుజ్జి బద్దు నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ బోడ రమేష్, రైస్ మిల్లు యజమాని మోహన్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, స్థానిక వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవాన్ష్‌ను ఆశీర్వదించిన అతిరథమహారథులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్, మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర దంపతుల కుమారుడి బారసాల మహోత్సవం గురువారం మండల కేంద్రంలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి గార్డెన్స్‌లో అంగరంగ వైభంగా జరిగింది. ఈ వేడుకకు ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, యువనేత రవిచంద్ర హాజరై గుగులోత్ దేవాన్ష్‌ను ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ముత్యం వెంకన్న, జిల్లా కో ఆప్షన్ యాకుబ్ పాషా, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, అంబటి వెంకట్ రెడ్డి, హరి, నారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కాలునాయక్, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, నారెడ్డి చందు, వార్డు కౌన్సిలర్లు బయ్య భిక్షం, ఎడెల్లి పరశురాములు, శ్రీను, కో ఆప్షన్లు మక్సూద్, నాయకులు పానుగోతు వెంకన్న, భాస్కర్, కృష్ణ, మహిపాల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య, రేఖ వెంకటేశ్వర్లు, లక్పతి, మునేష్, తదితరులు ఉన్నారు.

మృతి చెందిన కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని బీడీ కాలనీలో మరణించిన బచ్చన్నపేట గ్రామ నివాసి సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దాచేపల్లి శ్రీనివాస్ దశదిన కర్మరోజున ఆయన కుటుంబానికి బియ్యాన్ని అందించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగ రావు, సహాయ కార్యదర్శి నీల మల్లేష్, లక్కర్సు వెంకటేష్, ఎండి యూసుబ్, బండారు మల్లయ్య, గొర్ల అబ్బులు కూరకుల రవి, బోసాని బాలరాజు, దాచేపల్లి అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-గార్ల

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు తునగర్ విజయ్‌లు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థులు తమ బంగారు భవిష్యత్ కోసం కష్టపడి చదివి ఉత్తమఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయిని పుష్పకుమారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

2016 కంటే ముందు ఆధార్ గుర్తింపు కార్డు పొందిన ప్రజలందరూ 2023 లోపు త్వరితగతిన ఆధార్ అప్డేట్ పూర్తి చేసుకోవాలని తహసిల్దార్ చందా నరేష్ అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూయూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఇంటి నెంబర్ అడ్రస్‌కు సంబంధించిన పత్రాలను ఆధార్ సెంటర్‌లో అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-దంతాలపల్లి

ఒక వైపు ధనిక రాష్ట్రం అని చెబుతూనే బడ్జెట్‌లో వేతనాల కొరకు కేటాయింపులు చేసినప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొండయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం సబ్ ట్రెజరీ మరిపెడ కార్యాలయం ముందు మధ్యాహ్నం 1:00 గంటలకు నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో జీతాలు చెల్లించాలని ఉద్యమించాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని ఈ-కుబేరులో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను మార్చి నెల 31లోగా చెల్లించాలని, ప్రతినెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సాయంత్రం 4గం.లకు నిరసన ప్రదర్శన విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య కోరారు. వారితోపాటు జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి, మండల బాధ్యులు, యం.గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం













నవతెలంగాణ-మహబూబాబాద్

దేశం కోసం, దేశ స్వతంత్రం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అతిపిన్న వయసులో గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి షాహిద్ భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గూగులోతు సూర్య అన్నారు. గురువారం భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రైల్వే సెంటర్లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడారు. నేటి యువతకు, విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వీరుడుగా మాత్రమే అందరికి తెలుసు కానీ అతనొక అధ్యయనశీలి,అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు, వ్యాసాలు చూస్తే అప్పటికి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుందన్నారు.ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ జైలునుండి,పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశంలో దేశ రాజకీయాలపట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ పూర్తిగా తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు బానోతు సింహాద్రి, పట్టణ నాయకులు గుండ్ల రాకేష్, భూక్యా రాజేష్, సాయి, హరికృష్ణ, సీతారాం, ఆకాష్, రాంసింగ్ పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆలోచన అనుసరణీయం : వీరారెడ్డి

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్ ఆలోచన విధానాన్ని యువత అనుసరించాలని భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో షాహిదీ దివస్ కళ్లెం వీరారెడ్డి అధ్యక్షత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దేశ విముక్తి కోసం 23 సంవత్సరాల వయసులోనే ఉరికంబానికి ఉయ్యాలలోగిన అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదం కులతత్వం అంటరానితనంలకు దూరంగా దోపిడీ పీడనలేని సుఖశాంతులతో నిండిన దేశం రూపొందించాలని తలచి తమ ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాల కొనసాగింపు సాధన వ్యతిరేకంగా నేటి పాలకుల విధానం ఉందని, నాటికి నేటికి భగత్ సింగ్ ఆలోచన విధానం ఆదర్శనీయం ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, గౌరవ సలహాదారు ఎస్.గోవర్ధన్, తండ సదానందం, ధరావత్ వీరన్న కొమురు ఉప్పలయ్య, సైదులు రెడ్డి, గొర్రె శ్రీనివాస్, మాలోత్ భావ్‌సింగ్, కాపరపోయిన శ్రీనివాస్, డి.గోపి పాల్గొన్నారు.

భగత్ సింగ్ నివాళి అర్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్

తమ సమాజ స్థాపన కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన భగత్ సింగ్ ఆశలు కొనసాగించాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్ అన్నారు. గురువారం గ్రంథాలయంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం నవీన్ మాట్లాడారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి.విజయేందర్, సభ్యులు నిమ్మల శ్రీనివాస్, రుద్రారం వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, వెంకటరమణ, ఉజ్వల్, శారద, శిరీష, శృతిలయ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌బాటలో ప్రయాణించాలి : పీడీఎస్‌యూ

తొర్రూరు : భారతదేశంలో ఆంగ్లేయులస దోపిడీకి వ్యతిరేకంగా సాగిన గొప్ప జాతీయ ఉద్యమంలో విప్లవ వేగుచుక్క షహీద్ భగత్ సింగ్ చూపిన బాటలో నేటి యువత ప్రయాణించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుగు అనిల్‌లు అన్నారు. షహీద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా తొర్రూర్‌లో గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు జరపాలని పీడీఎస్‌యూ, పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. దుర్మార్గ దోపిడీదారులైన ఆంగ్లేయులను వెళ్లగొడితే నేడు స్వదేశీ దోపిడిదారులే కొత్త అవతారాలతోని ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం, అది ఇచ్చిన హక్కులను కాలరాస్తూ హిందుత్వ అగ్రకుల బ్రాహ్మణీయ భావజాలాన్ని మరోసారి అధిపత్యంలోకి తేవడానికి మనుధర్మాన్ని భారత రాజ్యాంగంగా తీసుకురానున్నారని ఆరోపించారు. భగత్ సింగ్ రచనలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల రచనలు చదివి ఉత్తేజం పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, శేఖర్, చరణ్, సిద్ధు, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : విప్లవ వీర కిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ 92 వ, వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు గురువారం మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన గొప్ప వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లని అన్నారు. భగత్ సింగ్ తన మిత్రులు కేవలం భారతదేశానికి అధికారం మార్పిడిని కోరుకోలేదని అన్నారు. ఈ దేశంలో ఉన్న కుల, మత, ఆర్థిక, సంస్కృతిక అంతరాలు తొలగి సమసమాజం ఏర్పడాలని కలలుగన్నారని, దాని కోసం 23ఏళ్ల ప్రాయంలోనే ఉరి కొయ్యలు ముద్దాడారని అన్నారు.తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఏ ఒక్క ప్రభుత్వ యూనివర్సిటీని స్థాపించకపోగా, దేశ ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి దుర్మార్గంగా నూతన జాతీయ విద్యావిధానం-2020 ను తీసుకొచ్చిందని అన్నారు. కార్పొరేట్లకు రుణాలను మాఫీ చేస్తూ ప్రజల పై పన్నుల భారాన్ని మోపుతుందన్నారు.రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందన్నారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,నూతన జాతీయ విద్యా విధానం-2020 రద్దు కొరకు, విద్యా ఉపాధి అవకాశాలపై విద్యార్థులు నిరుద్యోగులు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, ముఖేష్, నవదీప్, మల్లికార్జున్, రహీం, శివతేజ, ఉపేందర్, సంజయ్, ఇమ్రాన్, హేమంత్, సందీప్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్ఠ

ప్రగతి శీల యువజన సంఘం పివైఎల్ గంధంపల్లి, కొత్తపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు ఆవిష్కరించడం జరిగింది. పివైఎల్ జెండాను ప్రగతిశీల యవజన సంఘం పివైఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండారు ఐలయ్య ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు జీ.సక్రు పాల్గొని మాట్లాడుతూ భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా గంధంపల్లి, కొత్తపేటలో పీవైఎల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం చిన్ననాటి నుండే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి నటువంటి వ్యక్తిని కొనియాడారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ నవ జవాన్ భారత సభను ఏర్పాటు చేసి ఆ సభలో యువకులను అనేక మందిని చేర్చి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడని తెలిపారు. భారతదేశానికి నష్టాన్ని కలిగించే మూడు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ పార్లమెంటులో పొగ బాంబును విసిరి తన ఉద్దేశాన్ని చాటి చెప్పాడని తెలిపారు. భగత్ సింగ్‌ను ఉరితీసే నాటికి 23 సంవత్సరాల వయసు మాత్రమేనని 23 సంవత్సరాల వయసులోనే ఈ దేశం కోసం ఆలోచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ సభలో ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామ పాపయ్య, సిహెచ్ గణేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, సురేష్, ఏఐకేయంయస్ జిల్లా అధ్యక్షులు పుల్లన్న, వైస్ ఎంపీపీ తాత గణేష్, సర్పంచ్ ఇర్ప మమత, టిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్,సిపిఎం మండల నాయకులు బల్లెం ఆనందరావు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు బొమ్మ కంటి రాంబాబు, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాచర్ల వెంకన్న, జిల్లా నాయకులు పసనాది సత్యం, పందిపోటు వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు చల్లా కృష్ణ, కందగట్ల రాముడు, యాతం మణరెడ్డి, తోటకూరి రామకృష్ణ, శంకర్, నిరంజన్, వీరస్వామి, కస్తూరి, సైదులు, సాంబన్న, శ్రీను, దేవరకొండ కృష్ణ, వివిధ కుల సంఘాల నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ముందుకుతీసుకెళ్తాం : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న

పాలకుర్తి : భగత్ సింగ్ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసిని వాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్నమాట్లాడారు. భారతదేశాన్ని బ్రిటిష్ నుండి విముక్తి కలిగించే ప్రయత్నంలో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరి కంబానికి చిరునవ్వుతో వేలాడుతూప్రాణాలర్పించిన విప్లవవీరులు భగత్‌సింగ్ అన్నారు. కేంద్రప్రభుత్వం మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టాలన్నారు. ఎనిమిదేళ్లపాలనలో జరుగుతున్న దుర్మార్గాలను ప్రజలమధ్య పెడుతున్న మతచిచ్చు ఈదేశాన్ని పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసేప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రజాధనాన్ని కొల్లగొట్టేపనిలో స్వదేశీ విదేశీ కార్పొరేట్లు మునిగితేలుతున్నారని, దీనికి తోడు కార్మిక సంస్కరణ పేరుతో శ్రామిక ప్రజల హక్కులపై దాడిజరుగుతుందని ప్రజాతంత్ర హక్కులను పౌరహక్కులను కాలరాస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి. సారయ్య జీ సమ్మయ్య,సిహెచ్.శ్రీను,సిహెచ్.కుమార్,ఎండి.మహబూబ్,పరశురాములు, ఉప్పలయ్య, అబ్బాస్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ అడుగుజాడల్లో యువత పయనించాలి

గార్ల : ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ చిరు ప్రాయంలోనే ఉరి కంభాన్ని ముద్దాడిన విప్లవ వీరకిశోరం భగత్ సింగ్ అడుగుజాడల్లో యువత పయనించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరి నాయక్ అన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్ స్టేషను ప్రాంగణంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నతనం నుండి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తన అనుచరులు రాజ్ గురు,సుఖ్ దేవ్‌లతో కలిసి బ్రిటిష్ పాలన పై తీరుగుబావుటా ఎగురవేశారని అన్నారు. మతా రాజకీయాలతో దేశంలో చిచ్చు పెట్టాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, బిజెపి అనుసరిస్తున్న మతోన్మదానికి వ్యతీరేకంగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు ఉద్యమించాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ మండల అధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్,నాయకులు శ్రీను, రమేష్, ఆర్ వీరన్న, రాంబాబు, బి.నాగ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అధ్వర్యంలో...

భారత విప్లవ కెరటం షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను పిడిఎస్ యు అధ్వర్యంలో మండలంలోని మద్దివంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో జిల్లా నాయకులు యం.మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న తనంలో నే బ్రిటిష్ నిరంకుశ తత్వానికి ఉరి కొయ్య లను ముద్దాడిన వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్‌లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, మహేష్, సాయి, ఆకాష్, చరణ్ తదితరులు ఉన్నారు.

యువతరం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలి

గూడూరు : నేటి విద్యార్థి యువతరం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఇలా పోరాట వారసత్వాన్ని, వారి స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం అన్నారు. స్వతంత్ర ఉద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మాచర్ల గ్రామంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు జోగా రణధీర్ అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం కోసం భగత్ సింగ్ తన ఉద్యమ సహచరులైన రాజ్ గురు, సుఖ్ దేవ్‌లతో నిస్వార్థంగా రాజీలేని పోరాటాలు నిర్వహించి. విప్లవ వీరులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు సాంబరాజు, సమ్మయ్య, రామనాథం, లింగన్న, వెంకన్న, జంపయ్య, అశోక్, నరసయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.












బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం : సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

రఘునాథపల్లి : సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి కాసాని పుల్లయ్య అధ్యక్షత వాయించగా ముఖ్యఅతిథిగా రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ వారి బానిసల నుండి విముక్తి కలిగించే ప్రయత్నంలో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరికంబానికి చిరునవ్వుతో వేలాడుతూ ప్రాణాలర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టాలన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో జరుగుతున్న దుర్మార్గాలను ప్రజల మధ్య పెడుతున్న మతచిచ్చు. ఈ దేశాన్ని మధ్యయుగాలనాటి పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు.బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను గ్రామ గ్రామాన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు,సిపిఎంమండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల నాయకులు కడారి అంజనేయులు, నాల్కపల్లిదావీద్, పొదల లవకుమార్, రాము, నాగేష్, స్వరూప, రాజేశ్వరి, సాంబరాజు, మహేందర్, మైలారం వెంకటేశ్వర్లు, చాట్ల రాధిక తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, ప్రజా సంఘాల అధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

గార్ల : బ్రిటిష్ పాలకుల నిరంకుశ బానిస సంకెళ్ల నుండి భారతదేశాన్ని విముక్తి సాధించడానికి షాహిద్ భగత్ సింగ్ చూపిన పోరాట ప్రతిమ నేటి యువతకు ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. షహీద్ భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం సిపిఎం ప్రజా సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టేషను ప్రాంగణంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ పురవీధులలో కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నెహ్రూ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మతానికి స్థానం లేదు అన్న భగత్‌సింగ్ మాటలకు విరుద్ధంగా నేడు మత ద్వేషాలతో అధికారం చెలాయించాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని చెప్పారు.భగత్ సింగ్ వీలునామాను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు కందునూరి కవితా,కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వ ర్లు, ఎ.సత్యవతి, సిహెచ్. మౌనిక, టి.రమా, ఎ.వీరాస్వామి, ఎ.రామకృష్ణ, వీరభద్రం, రామకృష్ణ, సుజాత, శ్రీను, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు,సురేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం



నవతెలంగాణ-తరిగొప్పుల

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు అనే నినాదంతో ప్రభుత్వం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటి పోషణ సంబరాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీలకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ పక్షంలో 15 రోజులలో చేయాల్సిన పనుల గురించి అంగన్వాడీ వర్కర్స్ న్యుట్రి గార్డెన్, కిచెన్ గార్డెన్, మిలెట్స్,వెల్ వి షో,కిషోరా బాలికలకు ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి,ఐసీటీసీ రంజిత్ కుమార్, ఏసిడిపీఓ ఈ.విక్టోరియా పలు గ్రామాల అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చిన్నగూడూరు

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంగోళీగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ నవీన్ ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ కరుణాకర్, డాక్టర్ ప్రవీణ్ కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్సు బాయ్, ఆశాలు, కార్యదర్శి అజుమ్ పాల్గొన్నారు.

కేసీఆర్ పర్యటనలో తాగునీటి కోసం పరుగులు

నవతెలంగాణ-దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోనీ రెడ్డికుంట తండాలో ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వస్తున్నాడని తెలిసి వందల సంఖ్యలో వచ్చిన రైతులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు కనీస మౌలిక సౌకర్యాలు త్రాగునీరు, టెంటు, లేక ఎండలోనే ఇబ్బందులు పడిన విషయం బాధాకరమని వచ్చిన వారు ఆరోపించారు. కొందరు రైతులు ఎండ తీవ్రత భరించలేక కుర్చీలను గొడుగుగా మార్చుకొని ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించుకున్నారు. సీఎం కేసీఆర్ పర్యటన స్థలానికి మధ్యాహ్నం 1:30 హెలికాప్టర్‌లో వచ్చి 50 నిమిషాల సమయంలో పర్యటించి 2:25 సమయానికి హెలికాప్టర్లో వెళ్లిపోయారు.

పెద్దవంగర: అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మండలంలోని పోచారం, రెడ్డికుంట తండా, సర్పంచ్ తండాల్లో గురువారం పర్యటించారు. పోచారం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పరిసర ప్రాంతాల రైతులు ముఖ్యమంత్రి తమ పంటలను కూడా పరిశీలిస్తారని ఆశించారు. కానీ సీఎం నేరుగా సభస్థలి వద్ద ఉన్న పంటలను పరిశీలించడానికి వెళ్లడంతో ఆ రైతులు నిరాశకు గురయ్యారు. అధికారులైన మా గోడును పట్టించుకోని, తమకు న్యాయం చేయాలని రైతుల బానోత్ యాకూబ్, బానోత్ వెంకన్న, వెంకట్ రెడ్డి వేడుకున్నారు.








ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగేల్లి బిక్షపతి ఇటీవల మరణించగా వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని రిటైర్డ్ టీచర్ నాయిని వెంకటేశ్వర్లు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. నిరుపేదలకు సాయం చేయటంలో ఎప్పుడు ముందుండే నాయిని వెంకటేశ్వర్లును గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నీలం ఎల్లయ్య, నాగేల్లి పెద్ద వెంకన్న, నాగేల్లి చిన్న వెంకన్న, నాగేల్లి శ్రీనివాస్, సింగడాలా వీరస్వామి, రమేష్, సంజీవ, వెంకన్న, వినయ్, కరుణాకర్, సాంబయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ



7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శుక్రవారం 24 మార్చి 2023

నేడు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సాశ్వికాస్ పురస్కార్ జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏడు ఉత్తమ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అధ్యక్షతన మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఉంటుందని మండల అభివద్ధి అధికారి నరసింహమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

పాఠశాల సమగ్ర సమాచారం

యు డైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ

నవతెలంగాణ - ములుగు





పాఠశాల సమగ్ర సమాచారం యు డైస్ ప్లస్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని తెలిపారు. విద్యకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కేంద్రం క్రోడీకరించే క్రమంలో రూపొందించిన ప్రత్యేక పోర్టల్ యూడై ప్లస్లో కచ్చితమైన వివరాల నమోదుకు ఇప్పటికే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కార్యశాల(వర్క్ షాప్) నిర్వహించారు. ఇందులో పొందుపరిచే సమాచారం నూరుశాతం వాస్తవానికి దగ్గరగా ఉండాలని, గతంలోని విధా నాలకు మెరుగులు దిద్దనున్నారని, ఈ విషయంలో ప్రధానోపాధ్యాయుడిదే పూర్తి బాధ్యత అని తెలిపారు.ం ాష్ట్రంలోని ప్రతి పాఠశాల వివరాలు, భౌతిక వనరులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య తదితర సమాచారాన్ని యూడైస్ ద్వారా నమోదు చేసే వారమని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నుంచి ఈ సమా చారాన్ని సేకరించేందుకు యూడైస్ ప్లస్ పోర్టల్‌ను రూపొందించిందని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర విద్యాశాఖ స్టూడెంట్ ఇన్ఫో పేరిట అన్ని జిల్లాల పాఠశాలల వివరాలను నమోదు చేసి రాష్ట్రం, జిల్లా మండలం, ఆవాసాల వారిగా యూడైస్ ప్రత్యేక సంఖ్య కేటాయించే వారని అన్నారు. ప్రస్తుతం ఈ విధానాన్ని కేంద్ర పరిధిలోకి తెస్తూ నూతన విధానాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల విద్యా శాఖాధికారులకు నాలుగు నెలల క్రితం విజయవాడలో శిక్షణ ఇచ్చారన్నారు. యూ డైస్ ప్లస్ ద్వారా ఆధార్ నెంబర్ తరహాలో ప్రతి పాఠశాలకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించనున్నారనీ తెలిపారు. సాధారణంగా విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థుల సంఖ్య నిర్ధారణకు ఏటా సెప్టెంబర్ 30 ని యూడైస్డ్ గా పరిగణిస్తారని అన్నారు. ఆరోజు ఉన్న మిగతా వివరాలను నమోదు చేసి తర్వాత జరిగిన మార్పుల నమోదు కుదరక పోయేదనీ, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, వత్తిపరమైన విద్యార్హతలు, విద్యార్థులు, పాఠశాల గదుల మరమ్మతు, కొత్త గదుల నిర్మాణం తదితర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసే అవకాశం కల్పించనుందన్నారు. ప్రధానోపాధ్యాయులు అందించిన సమాచారాన్ని మదింపు చేసి తేడాలుంటే సరిచేసి వాస్తవ వివరాల నమోదుకు జిల్లా స్థాయిలో కార్యశాల నిర్వహించామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యలో మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలించి స్వయం మదింపునకు అవకాశం కల్పించి మరింత కచ్చితమైన సమాచారాన్ని పొందుపరుస్తున్నారన్నారు. రు.

పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయులదే : విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజు



యూడైస్ ప్లస్ వివరాలపై విజయవాడలో జరిగిన జాతీయ శిక్షణ శిబిరానికి హాజరయ్యామన్నారు. దీనిపై ప్రధానోపాధ్యా యులకు అవగాహన కల్పించి కొత్త నమూనాలో వివరాలు సేకరించామని, తుది వివరాల సమర్పణలో తేడాలుండొద్దని జిల్లాలోని 9 మండలాల ఎంఐసి కోఆర్డినేటర్ లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, సీఆర్పీలకు అవగాహన కల్పించి, తేడాలుంటే ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి వాస్తవ వివరాలను నమోదు చేస్తున్నామన్నారు.

నేటి నుండి టెన్త్ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు

నేటి నుండి (శుక్రవారం) నుండి పదవ తరగతి హాల్ టికెట్లు bsetelangana.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గురువారం తెలిపారు. పదవ తరగతి హాల్ టికెట్లు ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ నందు ఉంచడం జరిగిందని, వాటిని విద్యార్థులు డౌన్లోడ్ చేసుకొని వారి వారి సెంటర్, విద్యార్థి వ్యక్తిగత వివరాలు సరిగా ఉన్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు. పదవ తరగతి హాల్ టికెట్లలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని ఏసిజిఈ అప్పని జయదేవ్ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.

మహిళకు బ్యాగు అప్పగింత

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన హిమబిందు అనే మహిళ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆటోలో ప్రయాణించిన తన వెంట ఉన్న బ్యాగును ఆటోలోనే మరిచిపోయింది. ఈ తదుపరి ఆటోదిగాక గమనించి విధుల్లో ఉన్న పెట్రోకార్ హెడాకానిస్టేబుల్ శ్రీనివాస్ కు విషయాన్ని తెలిపింది. దీంతో స్పందించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సీసీ కెమెరాల ద్వారా ఆటోను గుర్తించారు. ఆ తదుపరి ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును తీసుకొచ్చి ఆమెకు అందించారు. అట్టి స్పందించి బ్యాగులో రూ. 10వేల నగదుతో పాటు ఇతరత్రా వస్తువులున్నాయి. కాగా, తన సమస్యను చెప్పగానే తక్షణమే స్పందించి బ్యాగును గుర్తించి అప్పగించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు ప్రయాణీకురాలు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కాగా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉన్న శ్రీనివాస్ ను ప్రయాణికులతో పాటు, పోలీస్ అధికారులు అభినందించారు.

పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

మునిసిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణ ప్రజలు పన్ను చెల్లించి పట్టణ అభివద్ధికి తోడ్పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను డిమాండ్ 7 కోట్లు కాగా అందులో 3.87 కోట్లు వసూలు(55 శాతం) మాత్రమే పూర్తయిందన్నారు. కావున భూపాలపల్లి పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నల్ల పనులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈనెల 31 లోగా చెల్లించి అపరాధ రుసుము తగ్గించుకోవాలని సూచించారు.

ములుగు నూతన ఎస్ఐ పవన్ కుమార్‌ను కలిసిన ఏబిఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ - ములుగు



ములుగు ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ ను అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ బోడ రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఏబిఎస్ఎఫ్ నాయకులు ఎస్ఐ కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మారేపల్లి నవీన్, టౌన్ కన్వీనర్ రామగిరి రాజు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని పోతుల వారి గ్రామంలో ఇటీవల మతి చెందిన రాస మల్ల నరసయ్య కుటుంబాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాల్ పల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షులు తోట జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు సడవలి, సింగిల్ విండో వైస్ చైర్మన్ స్వామి, సోషల్ మీడియా ఇన్చార్జ్ వంగల రాజేంద్ర చారి, మార్కెట్ డైరెక్టర్ మండల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు విస్తృత పర్చాలి : జిల్లా ఎంసీహెచ్ అధికారి పవన్

నవతెలంగాణ-మంగపేట



వైద్య సిబ్బంది సేవలు విస్తృతపర్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్ అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మానిటరింగ్ సూపర్వైజర్ సిహెచ్ భాస్కర్‌తో కలిసి సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు, రికార్డులు పరిశీలించిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ జాతీయ కార్యక్రమాలైన గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, వాక్సినేషన్, ఎన్సీడీ, బిపి, షుగర్ పేషెంట్లు, కంటి వెలుగు ప్రెస్క్రిప్షన్ ద్వార అద్దాల పంపిణీ పై రివ్యూ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నజిల్లా సరిహద్దు గ్రామాలైన తోగ్గూడెం, పాలయిగూడెం గుత్తికోయ గుడాలలో కూడా ఇమినైజేషన్ ఎన్సిడి, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కారం నిఖిల్, స్టాఫ్ నర్స్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎంలు అరుణ, సోమలక్ష్మి, సీతారావమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాద్వాయి



విధి నిర్వహణలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్ప వని ములుగు జెడ్పీ వైస్‌చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని గంగారం, ఎస్టి కాలనీ, బంజర ఎల్లాపూర్ లలోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లను ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అంది స్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధనపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీరెల్లి, అంకంపల్లి, కొత్తపల్లి గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ ఏజెన్సీలో ఉద్యోగ నిర్వహణలో నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు మీ చేతిలో ఉంటుంది కనుక మంచి కషి చేయాలని పేర్కొన్నారు. ఆమెవెంట స్థానిక సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్, జాగతి మహిళా జిల్లా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, నాయకులు నాగమ్మ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



నాలుగేండ్ల బహుజన పాలనపై చర్చ జరుగాలే

మరోమారు అవకాశం కల్పిస్తే నాలుగింతల అభివృద్ధి చేస్తా

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

40 ఏండ్ల గత పాలకుల పరిపాలన నుంచి నాలుగేండ్ల బహుజన పాలనపై ప్రజలు చర్చ జరుపాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును గురువారం భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్‌మీడియా ద్వారా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దుర్భాషలాడుతున్నారని, వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. నాలుగేండ్లు బీసీ బిడ్డకు అవకాశం ఇస్తే ఎలాంటి అభివద్ధి జరుగుతుందో రెడ్డిపల్లిలో జరిగిన అభివద్ధే నిలువుటెత్తు సాక్ష్యమన్నారు. నాలుగేండ్లు అవకాశం ఇస్తే రెడ్డిపల్లి, మోదేడుకు రోడ్ల సౌకర్యం, తాడిచర్లపక్కనే ఉన్న శాత్రాజుపల్లికి రహదారి సౌకర్యం కల్పించామని, మరోమారు అవకాశం కల్పిస్తే నాలుగింతల అభివద్ధిచేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. నేడు గిరిజనబిడ్డలకు ఎలాంటి కష్టాలు రాకుండా రహదారులు, బ్రిడ్జిలు నిర్మించామని అన్నారు. నాడు మంత్రిగాఉన్న సమయంలో ధన్వాడలోని చెరువు తవ్వుతుంటే పరిహారం తక్కువైతాందని ఎక్కువ చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరితే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఇక్కడి నీళ్ల హైదరాబాద్ తరలిస్తున్నారని మాట్లాడే ఎమ్మెల్యే దేవాదుల నుంచి వరంగల్‌కు పైపులైన్ పోతుంటే రెడ్డిపల్లిలోపాయింట్ పెట్టాలని ఎందుకు ఆలోచన చేయలేదో చెప్పాలన్నారు. అనంతరం మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి మొట్ట మొదటిసారిగా ఆర్టీసీ బస్సు నడిపించారు. మహాముత్తారం మండల కేంద్రంలో ఆర్టీసీబస్సుకు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షిణీ రాకేష్ ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులోని ఉన్న వారందరికి జెడ్పీ చైర్మన్ టికెట్ తీసుకుని యామన్‌పల్లి మీదుగా రెడ్డిపల్లి చేరుకున్నారు. రెడ్డిపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్సును ప్రజల సమక్షంలో ప్రారం భించారు. జెడ్పీ చైర్మెన్లను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, రైతుబంధు అధ్యక్షులు మార్క, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ మెండ వెంకటస్వామి పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవీ, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముదురుకోల రవి, తెలంగాణ కళాకారులు దాసరి జంగు కొండెంగర రాజమల్లు, తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్, కాలేశ్వర దేవస్థానం డైరెక్టర్లు మాజీ మండల యూత్ అధ్యక్షులు ధరమ్ సింగ్, బోర్ల గూడెం సర్పంచ్ కొండల్ రెడ్డి, గొర్లగూడెం ఎంపిటిసి వసంత రూప నాయక్, పెగడపల్లి సర్పంచ్ జగపతి నాయక్, రెడ్డిపల్లి సర్పంచ్ పుల్ సింగ్ నాయక్, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మనోహర్, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాబు పాల్గొన్నారు.



సంఘ సభ్యులకు అభినందన సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశంలో గురువారం కాళేశ్వరం దేవస్థానం,మార్కెట్ కమిటీ చైర్మన్లుగా,డైరెక్టర్లుగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలిసారిగా సంఘ సభ్యులను అభినందిస్తూ చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి తో పాటు పాలకవర్గ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత, కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావుతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంగల సమ్మయ్య, అనుముల శంకర్,దేవస్థానం డైరెక్టర్లు అడప సమ్మయ్యసిద్ధాంతి భాను ప్రకాష్,కలికోట దేవేందర్,కామిడి రాం రెడ్డి తదితరులు ఉన్నారు. సంఘ సభ్యులను ఉన్నత స్థానంలో కూర్చోబెట్టి గౌరవించినందుకు గర్వంగా ఉందని చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి,పాలకవర్గ డైరెక్టర్లు ఎండి ఇబ్రహీం ఖాన్,చిటికేసి సవిత,తోట సుధాకర్,చీర్ల తిరుపతిరెడ్డి,సమ్మయ్య,కలగూరి సమ్మక్క, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు సిద్ధాంతి బాను ప్రకాష్, కలికోట దేవేందర్, అడుప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంగాల సమ్మయ్య, శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ ,మాజీ సహకార సంఘం చైర్మెన్ ఎనమాంద్ర వామన్ రావు,మాజీ కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ పోత వెంకటస్వామి,నాయకులు ఆన్కరి ప్రభాకర్,ప్రకాష్,కారెంగుల బాపురావు, పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య దబ్బెట రవీందర్, మెరుగు లక్ష్మణ్, చిలుక రమేష్,చింతకుంట్ల సతీష్, తో పాటు రైతు నాయకులు,సంఘ సభ్యులు,ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పలు తీర్మానాలు ఆమోదం : చల్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో సంఘ అభివృద్ధికి ప్రవేశపెట్టిన పలు కీలక తీర్మాణాలు ఆమోదించారు. సీఈఓ రాజబాపు సంఘ వార్షిక నివేదికను సభ ముందు చదివి వినిపించారు. వాయిదా దాటిన రుణాలను రికవరీ, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు,వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఎజెండాలోని ముఖ్యాంశాలన్నారు. వార్షిక నివేదిక ను ఆమోదిస్తున్నామని ఛైర్మెన్ తిరుపతిరెడ్డి అన్నారు. నాబార్డు నుండి మంజూరైన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, మహాదేవపూర్ జీపి షాపింగ్ కాంప్లెక్స్ లో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం, విజయ ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి షాప్ ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు. మండల పరిషత్ కేటాయించిన స్థలాన్ని సంఘం అభివృద్ధికి ఉపయోగించేలా చూస్తామన్నారు. ముందుగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి ప్రయ త్నిస్తామని అన్నారు. మూడు సీజన్ల నుండి పెండింగ్ ఉన్న వారి ధాన్యం కొనుగోలు కమీషన్ రూ.70లక్షలు వెంటనే ఇవ్వాలని డీసిఓకు లేఖ పెడుతామని అన్నారు. భూమి లేని వారికి సభ్యత్వాలు ఉన్నాయని, బ్యాంక్ నుండి నోటీసులు పంపించి, విచారించాకే వారి సభ్యత్వం తొలగిస్తామన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సబ్సిడీ ధరలో రైతులకు టర్పెన్లు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రైతులు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే పండిన పంటకు గిట్టుబాటు ధర పొందడంలో ఇబ్బందులు ఉండవని కాళేశ్వరం దేవస్థాన ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు తమ సహకారం ఉంటుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉన్నత దిశలో సంఘం ఉందని,ప్రభుత్వ సంస్థల నుండే ఎరువులతో పాటు పురుగు మందులు అమ్మకాలు జరిగేలా,రైతులకు మేలు జరుగుతుందని జడ్పీటీసీ గుడాల అరుణ అన్నారు. రైతుకు సహకారిగా సహకార సంఘాలు పనిచేస్తాయని, అందుకే మా మండల పరిషత్ భూమి నీ 5 గుంటలు భూమి ఎంపీటీసీ ల సహకారంతో ఇవ్వడం జరుగుతుందని, 5 లక్షల ఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుందని పెట్రోల్ బంక్ త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ బీ రాణిబాయి అన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండ్యాల మమత, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పాలకవర్గ డైరెక్టర్లు ఎండి ఇబ్రహీం ఖాన్, చిటికేసి సవిత, తోట సుధాకర్, చీర్ల తిరుపతిరెడ్డి, సమ్మయ్య, కలగూరి సమ్మక్క, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు సిద్ధాంతి బాను ప్రకాష్, కలికోట దేవేందర్, అడుప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి, కాటార%శీ% మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంగాల సమ్మయ్య, శంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్న పత్రం లీకేజీ చేసి 30 వేల మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్ మీదకు తెచ్చి బలి చేసిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మెన్ లీకేజీ చేసిన వ్యక్తినీ వెంటనే సస్పెండ్ చెయ్యాలని కోరుతూ నిరసన తెలుపుతున్న నాయకులను గురువారం వారి ఇండ్లలోకి వెళ్లి అరెస్ట్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నం బీఆర్ఎస ప్రభుత్వం చేస్తున్నందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేషనేని రవి చందర్, ఎస్సార్ ఖురేషి అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని, బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో లికాంగ్రెస్ పట్టణ నాయకులు పూసల హరీష్, ఎండి నయుబుద్దిన్, సోహెల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా భోగ్ బండారో కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో శ్రీ బాలాజీ హేమాసాత్ మహారాజ్ ఆలయంలో గురువారం భోగ్ బండారో కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ , భూపాలపల్లి జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహముత్తారం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ కార్డు రేన్యువల్ తప్పనిసరి

నవతెలంగాన-చిట్యాల



2016కు ముందు ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు అప్డేట్ చేసుకోవాలని తహసిల్దార్ సరికొమ్ముల సమ్మయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వ హిస్తున్న ఆధార్ కేంద్రాన్ని అయన సందర్శించారు. ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ డక్యుమెంట్ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆధార్ కార్డు అన్ని అవసరాలకు చాలా శక్తివంతమైనదని అన్నారు. జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలు సుమారు 1000 ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనాలు పొందడానికి ఆధార్ కార్డును తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ సదానంద0 తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

కంటి వెలుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం మాదారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రతి పేదవాడికి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించాలన్న సంకల్పంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పేదోడి ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, కనీసం వైద్యసాయం అందించాలన్న ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. మన ఇంటి వద్దకే కంటి వెలుగును తీసుకువచ్చి ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారంమండల ప్రజాప్రతినిధులు, నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా ? : కాంగ్రెస్

నవతెలంగాణ -తాద్వాయి

అన్యాయమని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ఏంటని ప్రజాస్వామ్య దేశంలో పాలకుల నిరంకుశ వైఖరి విడనాడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ జెడ్పిటిసి బొల్లు విజయ దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్యాయాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఆనవాయితీ అయిందని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత జర్నలిస్టులపై కక్ష సాధింపులు పాల్పడుతున్నారని ప్రతి పక్షాలను ఎలాగో కొందరి సీనియర్ నాయకులను కొన్నామని, ప్రజల పక్షాన ప్రశ్నించే జర్నలిస్టులను అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్న పై అనేక కేసులు పెట్టి జైల్లో పెట్టడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందన్నారు. తీన్మార్ మల్లన్నను ప్రభుత్వం టార్గెట్ చేసుకుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, జగదీష్, మాజీ మండల అధ్యక్షులు భూపతి జనార్దన్(జేకే), కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, నార్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ భూషనబోయిన రవి కుమార్, నాయకులు మల్లేశ్, కుర్రీ పోషాలు, శివరాం, పిట్టల మహేందర్, కొండలరావు, నరసయ్య, బండి నాగరాజు, చారి, పిట్టల మహేష్, సురబాక ప్రసాద్, బండారి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి: బీజేపీ

నవతెలంగాణ - ములుగు

గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని బీజేపీ డిమాండ్ చేసింది. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల క్రిష్ణాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య వినతి పత్రం అందించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అకాల వర్షాలతో మిర్చి మొక్కజొన్న, వరి, పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని అన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించలేదని, నష్టపోయిన పంటల వివరాలను సేకరించి నివేదిక తయారు చేయలేదని అన్నారు. ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలుపరిచి రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలోని రైతు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, నియోజకవర్గ నాయకులు భూక్యా జవహర్ లాల్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, దొంతిరెడ్డి రవిరెడ్డి,యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి కొత్త సురేందర్,మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ములుగులో అర్సిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి : సేవాలాల్ సేన

నవతెలంగాణ - ములుగు

ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కోఆర్డినేటర్ (అర్సిఓ) కార్యాలయన్ని వెంటనే ములుగు లు ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడి దాదాపుగా 4 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేసి తదనంతరం ఆ కార్యాలయాన్ని మహబూబాబాద్ జిల్లాకు తరలించడం జరిగిందనీ, పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాలు ఏర్పడితే వాటిని కొంతమంది జిల్లా అధికారులు, అందులో పని చేసే సిబ్బంది సౌకర్యం కొరకు ఇట్టి కార్యాలయాన్ని తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, సౌకర్యం కోసం ప్రతి జిల్లాలో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే కొంతమంది అధికారులు స్వార్థం కోసం వేరే జిల్లాకు తరలించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ కార్యాలయాన్ని ములుగు జిల్లా కేంద్రంలో వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. లేదంటే ధర్నాలు చేయడానికి కూడా సంసిద్ధులై ఉన్నామని తెలిపారు.

ఇబ్రహీం పల్లె ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామం లో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐసీసీ కార్యదర్శి మాజీమంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంతెన సుధాకర్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మంతెన నరేష్, కోశాధికారిగా రాజేందర్, అధికార ప్రతినిధి మంతెన శ్రీను, ప్రచార కార్యదర్శిగా కొలుగూరి రాజు, సంయుక్త కార్యదర్శి గా మంతెన నవీన్, కార్యవర్గ సభ్యులుగా తరుణ్, రాజేందర్, దేవేందర్, చంద్రయ్య, రఘు, సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతాకని సమ్మయ్య, రాష్ట్ర మహిళ పీసీసీ కార్యదర్శి అంగోత్ సుగుణ, మహిళ మండల అధ్యక్షులు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు దుర్గం రాజబాబు, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దీన్ దయాల్ ఉత్తమ పంచాయతీల ఎంపిక

ఎంపీడీవోసురేందర్‌గౌడ్

నవతెలంగాణ-రేగొండ

జాతీయ దీన్ దయాల్ ఉత్తమ గ్రామపంచాయతీలు రేగొండ మండలంలోని మూడు గ్రామాలు ఎంపిక చేయబడినవని మండల అభివద్ధి అధికారి జి సురేందర్ గౌడ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించిన పలు అభివద్ధి కార్యక్రమాల పైన జాతీయస్థాయిలో అవార్డుగా ఎంపిక కాబడిన గ్రామపంచాయతీలు పొనగల్లు, వెంకటేశ్వర్లపల్లి, దమ్మన్నపేట. గ్రామాలు ఎంపిక కాబడినట్లు పేర్కొన్నారు. ఎంపిక కాబడినగ్రామపంచాయతీ సర్పంచులకు శుక్రవారం మండల కేంద్రంలోనిరైతు వేదికలో పురస్కా, అవార్డులను ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా జాతీయ దిన్ దయాల్ గ్రామంగా దమ్మన్నపేట ఎంపిక కావడం హర్షణీమని సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు సర్పంచ్ అన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-ఐనవోలు

ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లి వివిధ రకాల మొక్కలు, పూలు, కాయలు, పండ్లు ,వివిధ రకాల కాయగూరలు, పంటలు, డంపింగ్ యార్డ్ ,నర్సరీ చూపించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉడుత గూడెం పల్లె ప్రకతి వనం చాలా అద్భుతంగా ఉంది. అన్నిరకాల మొక్కలు ,పూలు, కాయలు,పండ్లు ఉన్నాయి. ఇది విద్యార్థులకు చాలా చక్కగా ఉపయోగపడింది.ఈ అవకాశం కల్పించిన గ్రామ సర్పంచ్ బరిగల ఆరోగ్యం కి, పంచాయతీ సెక్రెటరీ దీపిక కి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు చాలా సంతోషంగా, ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటనలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్ గ్రామం లో గురువారం ఇటీవల కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన మొక్కజొన్న,అరటి,మిరప తోటలను మండల వ్యవసాయ విస్తరణ అధికారి సౌరపు రాకేష్ గురువారం రైతులతో కలిసి నేరుగా పంటలను పరిశీలన చేశారు.అలాగే మండలం లోని జమాల్ పురం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జనాల్ పురం సర్పంచ్ పిడుగు రేణుక - సాయిలు, జామాల్ పురం టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రవి,నాయకులు గోపరాజు సారయ్య, వీఆర్ఏ ఆకుల విజేందర్, రైతులు భైరబోయిన సదయ్య, సంపత్, బండి బిక్షపతి, పిడుగు రమేష్, రాంబాబు,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులపై రోజురోజుకు పెరిగిపోతున్న దాడులు అప్రజా స్వామి కమని,రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ విధానాలకు నిరసనగా తెలంగాణ యావత్ జర్నలిస్ట్ లు ఏకమై ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఖండించాలని పర్వతగిరి మండల అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల ఆశలను, ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పేలా జర్నలిస్టుగా తన విధినే నిర్వహించి రాష్ట్ర సాధనలో జర్నలిస్టుగా ప్రముఖ పాత్ర పోషించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షుడు బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం రంజిత్, లీగల్ అడ్వైజర్ గొల్లపల్లి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు గణపురం అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం కరుణాకర్, ఆఫీస్ ఇంచార్జ్ మునిగె శ్రీకాంత్, భూక్య ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-పర్వతగిరి



వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అడ్డగించి అవమాన పరిచిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని మాదిగ దండోరా వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అవమానపరిచిన సర్పంచ్ వెంటనే భర్తరఫ్ చేసి చట్టపరంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే అతని పైన ఎస్సీ ఎస్టీ కేసును పెట్టాలని కోరారు.వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు పునావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయ కులు బొట్ల కుమార్, చిన్న పెళ్లి శ్రావణ్, సంకినేని అనిల్, చిన్న పెళ్లి అజయ్, సునీ ల్, సంకినేని సంతోష్, సింగరాయపు నిఖిల్, ఆబర్ల వంశీ, బాల్య సుమన్, చిన్న పెళ్లి కార్తిక్, నకిరేకంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-సంగెం

గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను సీఎం కేసీఆర్ పర్యటన దష్ట్యా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ పర్యటనను అడ్డుకుంటామని మమ్మల్ని అరెస్ట్ చేయడం సమంజసం కాదని తీవ్రంగా ఖండించారు. అకాల వర్షాలకు పంటనష్టం జరిగిన పట్టించుకోవడం లేదని మొన్న మా నాయకుడు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నిరసన దీక్ష ద్వారా ప్రశ్నించామే కానీ కేసీఆర్ పర్యటనను ఎందుకు అడ్డుకుంటాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పంట నష్టం ఎకరాకు 10వేలు కంటితుడుపు చర్య మాత్రమేనని, 50 వేల పంట నష్టపరిహారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.తమను అక్రమంగా ఎన్ని రోజులు నిర్బంధించినా తాము పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. అరెస్ట్ అయినావారిలో జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్,బిసి సెల్ అధ్యక్షులు వజ్ర రాజు ఉన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా తిరుపతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేవైఎం హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధిగా మారం తిరుపతిని నియమిస్తూ భారతీయ జనతా యువమోర్చ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సదర్భంగా స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ చేతుల మీదుగా భరత్‌గౌడ్ ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, స్థానిక నాయకులకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి



నవతెలంగాణ-సుబేదారి

ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లుల మంజూరు కోరుతూ మార్చి 24న హనుమకొండ,వరంగల్ జిల్లాల ట్రెజరీ కార్యాలయాల వద్ద మధ్యాహ్నం 3-30 గంటలకు జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండని యూ ఎస్ పి సి భాద్యులు కోరారు. గురువారం సుబేదారి పాఠశాలలో కార్యచరణ సమావేశం నిర్వహించామని యుఎస్‌పీసీ బాధ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల బిల్స్ , ఎయిడెడ్ టీచర్ల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా ట్రెజరీ కార్యాలయాల ముందు శుక్రవారం నిరసన ప్రదర్శనలను చేపట్టనున్నది. అందులో భాగంగా వరంగల్ ,హన్మకొండ జిల్లాల ట్రెజరీ కార్యాలయాల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో జిల్లాలోని ఉపాధ్యాయులందరూ అధికసంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి భాగస్వామ్య సంఘాలైన టిపిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు తిరుపతి, రమేష్ ,డి టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, యుటిఎఫ్ బాధ్యులు రాజు, సదాశివ రెడ్డి, కుమార్ ,టి పి టి ఎఫ్ బాధ్యులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, డిటిఎఫ్ బాధ్యులు సుదర్శనం, శ్రీనివాస్, గోవిందరావు మనోజ్ గౌడ్,బైరి స్వామి, లక్ష్మయ్య ,కుమారస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-నర్సంపేట

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. గురువారం సీపీఐ(ఎం) కార్యాలయంలో భగగ్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లరించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 23ఏళ్ల వయస్సులోనే దేశ ప్రజల విముక్తి కోసం ఉరికొయ్యలను ముద్దాడిన త్యాగధనులు అని కొనియాడారు. బ్రిటీషు సామ్రాజ్యం వీరో చితంగా పోరాడిదేశాన్ని విముక్తి చేశారని తెలిపారు.నేడు కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అమరులు అందించిన స్ఫూ ర్తితో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మండల నాయకులు బుర్రి ఆంజనేయులు, కందికొండ రాజు, సింగారపు బాబు, ఎండీ.ఫరిధా, వజ్జంతి విజయ, బ్లి స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, దాసరి నరేష్, నర్సింహారాములు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రం ఇచ్చింది లేదు..సచ్చింది లేదు





మన బతుకులు మనమే బాగు చేసుకొందామని ముందుకు..

నష్టాన్ని కళ్లారా చూశాను.. ఎకరాకు రూ.10 వేల పరిహారం

రైతులు ధైర్యం చెడొద్దు..ప్రభుత్వం అండగా ఉంటుంది

నర్సంపేట పర్యటనలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-నర్సంపేట

"రాష్ట్రంలో రాళ్ల వర్షం..గాలులతో పంటలన్ని దెబ్బతిన్నాయి..కిందటి సారి పంటల నష్టంపై యేడాదిగా ఎదురు చూశాం..కేంద్రం ఇచ్చింది లేదు.. సచ్చింది లేదు..ఆలస్యం అవుతుందని ఇక మన రైతులను మనమే ఆదుకుందామని నష్ట పరిహారాన్ని విడుదల చేశాం.. తిరిగి ఇటీవల అదే తీరులో రాళ్ల వర్షాలు పడి నష్టపోవడం బాధాకరం..దెబ్బతిన్న పంట లను కళ్లారా చూశాను.. రైతుల బాధలను స్వయాన విన్నా.. కిందటి నష్ట పరిహారం ఎటూ సరిపోదు.. ఈపంటలపై ఎకరాకు రూ.10వేలకు పెంచి పరిహా రం ఇస్తాం.. మొన్నటిలా దొంగలు పడ్డ ఆర్నెళ్లకు వ చ్చినట్లు కాదు..వెంటనే రై తులకు సహాయం అందిం చాలని ఆదేశాలు ఇచ్చాను. రైతులు ధైర్యం మాత్రం చెడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది.." అంటూ సీఎం కేసీఆర్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరును ఎత్తిచూపుతూ రైతులకు భరోసానిచ్చారు. నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం అడవిరంగాపురంలో ఈనెల 18, 21న వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలను కేసీఆర్ సందర్శించారు. విరిగి నేలకొరిగిన మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ మాలోతుకవిత, చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, టీ.రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకెడే, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బాగా నష్టపోయాం సారూ.. జర ఆదుకొండి : బొంపెల్లి రజనీకర్ రైతు

వరి, మొక్కజొన్న పంటలను పండించా ను..వడగండ్ల వానకు పంటంతా పోయింది. మూడెకరాలలో వరిపై ఎకరాకు రూ.50 వేలు, మొక్కజొ న్నపై రూ.25 వేల పెట్టుబడి అయింది ..బాగా నష్ట పోయాం..ఆదుకోకపోతే అప్పుల పాలౌతాం..సారూ అంటూ ఏకరు పెట్టాడు.

క్రిమి సంహారక మందుతో మహిళ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-నల్లబెల్లి

తాసిల్దార్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని బిల్నాయక్ తండాకు చెందిన మాలోతు పద్మ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి గురువారం ప్రయత్నించగా ఏఎస్ఐ బి రాజేశ్వరి ఘటన స్థలానికి చేరుకొని మందు డబ్బాను తీసుకోవడానికి ప్రయత్నం చేయగా వారి ఇరువురి మధ్య తోపులాట జరగగా డబ్బాలో ఉన్న మందు వెదజల్లగా ఏఎస్ఐ కండ్లల్లో పడగా వెంటనే ఆమెను నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై తాసిల్దార్ దూలం మంజులను వివరణ కోరగా గత ఐదు రోజుల క్రితం వచ్చి స్లాట్ బుక్ చేసుకున్నాము రిజిస్ట్రేషన్ చేయమని కోరితే పత్రాలు సరిగా లేవు అని చెప్పగా గొడవ చేసి పెట్రోల్ పోసి అంటిస్తామని బెదిరించారు. ఈ విషయమై నేను కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశాను వారితో మాట్లాడి రిజిస్ట్రేషన్ చేస్తానని, ప్రస్తుతం కలెక్టర్ సీఎం ప్రోగ్రాం లో ఉంది శుక్రవారం తెలుసుకొని చెప్తానని తాసిల్దార్ అన్నారు. ఈ విషయం చెప్పినప్పటికీ వారు కోపంతో ఆగలేక పురుగుల మందు తీసుకొచ్చుకొని కార్యాలయంలో బీభత్సం చేశారని తెలిపారు. ఈ విషయమై బాధిత రైతు మాలోతు పద్మను అడుగగా గత ఐదు రోజుల నుండి మేము రిజిస్ట్రేషన్ గురించి కార్యాలయానికి రోజు తిరుగుతున్నప్పటికీ రేపు ఎల్లుండి చేస్తానంటూ మాయమాటలు చెబుతూ మభ్యపెడుతూ వస్తున్నారని, పిల్లల చదువుల కోసం అప్పులు చేసి చదివిస్తున్నప్పటికీ డబ్బులు సరిపోక భూమి అమ్ముకోవడం జరుగుతుందని భూమి రిజిస్ట్రేషన్ చేస్తేనే డబ్బులు ఇస్తానని కొనేవారు చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం తహసిల్దార్ చెప్పడం లేదని మనోవేదనకు గురై పురుగుల మందు తాగడానికి ప్రయత్నించానని అన్నారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి





నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం చింతగట్టు ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలోని గుడిసెవాసుల కాలనీలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. హక్కుల సాధన కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 9 ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాన్ని నిలిపివేయాలన్నారు. రైతులు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే ఆపాలన్నారు. అకాల వర్షంలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బడ్జెట్ కేటాయించాలన్నారు. పని దినాలు 200 రోజులు పెంచి కనీస వేతనము రోజుకు రూ.600 నిర్ణయించాలన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ మాట్లాడుతూ కనీస వేతనము రూ.26వేలు, పెన్షన్ రూ.10వేలు అందరికీ చెల్లించాలని కోరారు. అర్హులైన అందరికీ గహ వసతి కల్పించాలన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రైతు పండించిన పంటకు గ్యారెంటీతో కూడిన సేకరణతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్ద ధర 50 శాతం ఉండాలని దానికి చట్టబద్రత కల్పించాలన్నారు. పేద, మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాన్నారు. 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు కరుణ, అనిఫా, అజీమా, వెంకన్న, సమ్మయ్య, రాజు, మౌనిక, లత, సతీష్, పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ : ఎం.చుక్కయ్య

ఎన్జీవోస్‌కాలనీ : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల ఉపాధి నీ దెబ్బతీసే విధానాలు ఉపసంహరించు కోవాలని, కిసాన్ మజ్దూర్ సంగర్ష్ యాత్ర పిలుపులో బాగంగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ గురువారం రోజున హనుమకొండలోని సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యసాయ రంగ ప్రైవేటీకరణకు కు అంతా సిద్ధం చేస్తుందన్నారు. మరోవైపు తెలంగాణ లో పత్తి ధరలు పడిపోయినా సి సి ఐ రంగంలోకి దిగిలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కుబేరులు ఆక్రమించుకోవాలని ఆశాగా ఎదురు చూస్తున్నారనీ, గ్రైన్ మార్కెట్స్, కో-ఆపరేటివ్ వ్యవస్థను కబళించాలని అధానిలు ఆవు రావు రూ మంటూ ఎదురు చూస్తున్నారని చుక్కయ్య ఆన్నారు.ఈ విదానాలపై రైతులను చైతన్యం చేస్తున్నామని అన్నారు.

ఫిబ్రవరి నుండి మార్చి వరకు మండల, గ్రామాల్లో పర్యటించి ఛలో ఢిల్లీ గురించి వివరిస్తామని చుక్కయ్య మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జిల్లా నాయకులు బండి పర్వతాలు, బొల్లం సాంబరాజు, రాజన్న సర్కార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో పంట నష్టంపై అధికారుల నివేదిక









నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 18 నుంచి 21 పడిన వడగండ్ల వానలకు వరంగల్ జిల్లాలో దెబ్బతిన్న పంటల నివేదికను సీఎం కేసీఆర్‌కు అధికారులు నివేదించారు.గురువారం దుగ్గొండి మండలం అడవీరంగాపురం గ్రామంలో పంటల క్షేత్ర స్థాయి పరిశీలన కోసం సీఎం కేసీఆర్ పర్యటించారు. మధ్యాహ్నం 2:40లకు హెలికాప్టర్ నుంచి చేరుకొన్న కేసీఆర్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పచ్చరంగు కండువా కప్పి ఆహ్వానించారు.హెలిప్యాడ్ సమీపంలో వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రతిబింబించే ఫొటోల ప్రదర్శన, వడండ్లకు రాలిన పంట దిగుబడులను తిలకించారు. జిల్లాలో జరిగిన నష్టంపై కలెక్టర్ పీ.ప్రావీణ్య వివరించారు. పంట చేతికొచ్చే దశలో వడగండ్ల పడి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సీఎంకు తెలిపారు. కాగా వరంగల్ జిల్లాలో 54వేల 152 మంది రైతులు 69 వేల 838 ఎకరాలలో వివిధ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. మొక్కజొన్న 54,424 ఎకరాలు, పత్తి 111.2 ఎకరాలు, వరి 12,006 ఎకరాలు, వేరుశనగ 101 ఎకరాలు, మామిడి 583 ఎకరాలు, ఎర్ర మిర్చి 290 ఎకరాలు, అరటి 183 ఎకరాలు, కూరగాయలు 1998 ఎకరాలు తదితర పంటలను నివేదించారు. వడగండ్ల వర్షాలలకు పంటు, పశు సంపద, దెబ్బతిన్నాయి, పలు ప్రాంతాల్లో ఇండ్లు కూలిపోయి నష్టవాటిల్లింది. 48 గంటల వ్యవధిలో 57.7 మిల్లీ మీటర్‌ల వర్షపాతం నమోదు అయింది. వార్షిక సగటు వర్షపాతం 1338.1 మి.మీ కాగా 2,16,027 ఎకరాలు నికర సాగు విస్తీర్ణం కాగా 69వేల 838 ఎకరాలు పంట దెబ్బతిని 54,152 మంది రైతులు నష్టపోయారు. 320 ఇండ్లు దెబ్బతిన్నాయి. 313ఇండ్లు పాక్షికంగా 7 ఇండ్లు కూలిపోయాయి. 1032 గొర్రెలు, మేకలు, కోడిగుడ్లు, గేదెలు మరణించాయి. దుగ్గొండి, ఖానాపురం, గీసుకొండ, సంగెం, చెన్నారావుపేట, నర్సంపేట, ఖిలా వరంగల్ మండలాలలో అధిక ప్రభావం ఉంది. అకాల వర్షాల కారణంగా వాటిల్లిన నష్టాన్ని అంచనా వేయడానికి 65 మందితో 13 బృందాలను క్షేత్ర స్థాయిలో విధులు చేపడున్నారు. దెబ్బతిన్న గృహాలపై జివో 2 ప్రకారం నష్టపరిహారం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆహార భద్రత నుంచి పౌష్టికాహార భద్రత దిశగా అవగాహన కల్పించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఆధునిక రోగాల నివారణలో సిరిధాన్యాలు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నాయని, ఆహార భద్రత నుంచి పౌష్టికాహార భద్రత దిశగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పోషణ పక్షం సందర్భంగా గురువారం మహి ళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంపూర్ణ పౌష్టికా హార ఆరోగ్య రక్షణ ఇవ్వగల సామర్థ్యం సిరి ధాన్యాలకు ఉన్నదని, ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా కొద్దిపాటి వర్షాలకు పండే పంటలనీ, వీటిలో పోషకాలు మెండుగా ఉంటాయని వీటిని పండించడానికి ఆర్థిక వనరుల ఖర్చు కూడా చాలా తక్కువనీ, సిరిధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఈ అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలని అన్నారు.

సిరి ధాన్యాలు ప్రధానంగా కొర్రలు, అరికలు, సామలు, ఊదలు, రాగులు, సజ్జలు, వరిగులు, జొన్నలు మొదలైనవనీ వీటి వీటి ద్వారా ఆధునిక కాలంలో వచ్చే రోగాలను దూరం చేసుకోవచ్చని, ఈ సిరిధాన్యాల వినియోగం గురించి విస్తత అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఈ సిరిధాన్యాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

కార్యక్రమంలో గ్రామీణ అభివద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబ శివరావు, పౌరసరఫరాల అధికారి వసంత రాణి, జిల్లా ఎస్సీ అభివద్ధి అధికారి నిర్మల, జిల్లా ఆయుష్ శాఖ అధికారి రామారావు,జిల్లా వ్యావసాయ అధికారి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాధాదేవి, సిడిపిఓలు ఎం భాగ్యలక్ష్మి, పి స్వరూప, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సుమలత, మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల కు చెందిన సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ స్ఫూర్తితో ఉద్యమించాలి









నవతెలంగాణ-మట్టెవాడ

భారత దేశ స్వతంత్రం కోసం దేశ ప్రజల బానిసత్వపు సంకెళ్లు తెంచడం కోసం పోరాడిన విప్లవ వీర కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌లలాస్ట్ పూర్తితో మన హక్కులపై పోరాడాలని సిపిఐఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్‌సాగర్ పిలుపునిచ్చారు. సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా కమిటీ సభ్యులు గానేపాక అధ్యక్షతన గురువారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ ఆర్టిఏ ఆఫీస్ జంక్షన్ కేంద్రలో ఏరియా సిపిఎం కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్ దేవ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ , పార్టీ సభ్యులు పాల్గొని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్ల వయస్సులో దేశ ప్రజల విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడిన త్యాగధనులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులన్నారు. ప్రజల కష్టాలు తొలగలేదన్నారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో చేరి దీనికి అనుబంధంగా భారత నవజవాన్ సభ స్థాపించి దేశంలోని యువకులను జాతీయత భావాలు,విప్లవ భావాలు,దేశభక్తి నేర్పి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం పోరాటం చేశారు. అలాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను నేడు బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తీసివేయడం సిగ్గుచేటు, బిజెపి ప్రభుత్వానికి నిజమైన దేశభక్తి, జాతీయత భావాలు ఉంటే వీరికి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యువతరం ఆయన స్ఫూర్తితో దేశంలో నెలకొన్న స్వార్థం దరిద్రం, అవినీతి ,నిరుద్యోగం, అసమానతలను తరిమికొట్టేందుకు పోరాటం చేయాలనీ అందుకోసం భగత్ సింగ్,రాజు గురు, సుక్ దేవ్ ల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు సాంబమూర్తి సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు , ఉపాధ్యక్షులు సతీష్ శాఖ కార్యదర్శులు రవినాయక్ పూర్ణ చెందర్ వెంకటేశ్వర్లు శంకర్ శ్రీనివాస్ ఉపేందర్ గోళన్న సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : గురువారం భగత్ సింగ్ 92వ వర్ధంతి 49వ డివిజన్ లోని కోట చెరువు భూ పోరాట కేంద్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద సంపత్ హాజరై మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటం కోసం అతి చిన్న వయసులో తన ప్రాణాలను దేశ ప్రజల కోసం అంకితం చేసిన యువకిశోరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, ఎన్నో వెంకటేశ్వర్లు, కార్యకర్తలు మురళి వినయ్ జడ రమేష్ రేణిగుంట్ల చందర్ యాదగిరి సురేష్ రాజేందర్ తదితరులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : న్యూ లయోలా హైస్కూల్ కుమార్ పల్లి మార్కెట్ , హనుమకొండ లో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. వారిచిత్రపటాలకు పూలమాలలు వేసి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పార్లమెంట్ పై దాడి చేసి అతి చిన్న వయసులో దేశం కోసం ఉరికంబం మెక్కి చిరునవ్వుతో ముద్దాడిన వీరులు భగత్ సింగ్ ,రాజు గురు, సుఖ్ దేవ్ అని ఆయన అన్నారు. నేడు సమాజంలో నెలకొన్న సమస్యలపై భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి. కుల మత రహిత సమాజం కొరకై అందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేసిన యోధుడు భగత్ సింగ్ అని డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. గురువారం రాంనాగర్ జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నోముల కిషోర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు భారత స్వాంతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు పతాకాన్ని ఎగుర వేశారని అన్నారు. ఈ ముగ్గురిని బ్రిటీష్ ప్రభుత్వం 23మార్చి 1931లో ఉరితీసిందన్నారు. వీరు స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రశ్రేణికి చెందిన వ్యక్తులుగా దేశభక్తికి మారుపేరుగా నిలిచారన్నారు. యావత్ భారతదేశ యువతకు స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించదగ్గ భగత్‌సింగ్ జీవితం ఆదర్శవంత మైందని అన్నారు. అదే విదంగా బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ మను వాదులు మేమే దేశభక్తులు అంటూ ప్రచారాలు చేసుకుంటూ దేశంలో మనువాదాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. భగత్ సింగ్ వారసులుగా మనందరం దాన్ని తిప్పి కొట్టాల్సిన అవస రం ఉందన్నారు. దేశంలోఈ మతోన్మాద బీజేపీ లోగుట్టును గూర్చి ప్రజలకు తెలియజేయడంలో యువత ముందు వరసలో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, చిలుక జంపన్న, రచపుడి యువన్, దేవేందర్, శ్రీకాంత్, స్రవంతి, శ్వేతా, ఎన్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : గీసుగొండ మండలం మనుగొండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించి,నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టీ దయాకర్,ఎస్ఎంసి చైర్మన్ నమిండ్ల రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చాడ కొమురారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రుద్ర ప్రసాద్,వజ్రరాజు, ఉపాధ్యాయులు ప్రసాద్,కనక స్వామి శైలాదేవి,విజయ రాణి,పద్మ, వసుంధర, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ ప్రాంగణంలో ఏబిఎస్ఎఫ్, ఏఐఎఫ్డిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. దేశంకోసం వారు చేసిన త్యాగాలను గురించి విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : వరంగల్ నగరంలోని వెంకట్రామ జంక్షన్ సమీపంలో కాంగ్రెస్ నాయకుడు జంగం ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందేల లాజర్, ఎండి గౌస్, రంజిత్, రామ్మూర్తి, లక్ష్మి, చిన్న, భద్రయ్య, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : భగత్‌సింగ్ స్ఫూర్తి యువతకు ఆదర్శమని డివైఎఫ్ఐ కాజీపేట మండల కార్యదర్శి చిలుక జంపన్న అన్నారు. గురువారం ఖజీపేట చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జంపన్న మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులన్నారు.

జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం స్వాతంత్ర్యం కోసం పార్లమెంటుపై పొగబాంబులతో దాడి చేసి బ్రిటీష్‌వారిని భయపెట్టాడన్నారు. మతోన్మాదం దేశానికి చాలా ప్రమాదకరమని ఆనాడే చెప్పారన్నారు. భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువన్, దేవేందర్, శ్రీకాంత్, రాంఖీ తదితరులు పాల్గొన్నారు.

దేశం కోరకు ఉరితాడు ను ముద్దాడిన త్యాగశీలి భగత్ సింగ్ అని డివైఎఫ్ఐ హన్మకొండ సౌత్ మండల ఉపాధ్యక్షులు రచపుడి యువన్ అన్నారు. 49 వ డివిజన్ ప్రగతినగర్ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ 92 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా రాచపూడి యువన్ హాజరై భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, ప్రణయ్, చామంతి, శివాణి, శ్రీవెని, తదితరులు పాల్గొన్నారు.

పరకాల : స్వతంత్ర సమరయోధులు ,ఉద్యమకారులు భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని స్థానిక అమరధామంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నేటి యువత ఉద్యమ పోరాట వీరులు భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి ,వార్డు కౌన్సిలర్లు ,నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ....

ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మడికొండ కళ్యాణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్ లో భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు ,యువత స్వతంత్ర సమరయోధులు దేశ స్వతంత్రం కోసం ఒంటి శక్తితో పోరాడిన వీరుడు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా స్ఫూర్తి తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రశాంత్ ,కార్తీక్ ,కళ్యాణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టెవాడ : కామ్రేడ్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సభలో న్యూ డెమోక్రసీ నాయకుల పిలుపు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని గవి చర్ల క్రాస్ జంక్షన్ లో కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 92వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షత వహించన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా అప్పారావు నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న హిందూ మతోన్మాదానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే కారణమని వారన్నారు ఆర్ఎస్ఎస్ బిజెపి వీటి అనుబంధ హిందూ ఉన్మాద సంస్థలు ప్రజల మధ్య మత వైశ్యామ్యాలు పెంచి దాడులకు పాల్పడుతున్నాయని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర నాయకులు ఎర్ర జయ బాబు సాంబయ్య భాష పాక అశోక్ జన్నారం రాజేందర్, చందర్ లతోపాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : విప్లవోద్యమ దార్శనికుడు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ అని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. గురువారం హసన్‌పర్తి మండలంలోని రామారం గ్రామ శివారు ఎస్సారెస్పీ భూ పోరాట సెంటర్‌లో షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి బ్రాంచీ కార్యదర్శి గాజుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావాలని కోరుకున్నాడని అన్నారు. అందులో భాగంగానే ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చారని తెలిపారు. అతి చిన్న వయసులోనే భారతదేశ పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేసి స్వాతంత్ర పోరాటానికి రూపకల్పన చేశారన్నారు. 23 ఏళ్ల వయసులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడారని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి వీరుల జీవితం స్ఫూర్తిదాయకమని కొడియాడారు. భగత్ సింగ్ లాంటి వీరులను చూసి ఆనాటి బ్రిటిష్ పాలకులు భయంతో వణికిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోల్కొండ కుమార్, నాయకులు సాంబయ్య, పౌలు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : దేశం స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయ సాధనకు తమ వంతు కషి చేస్తామని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. గురువారం శివనగర్ లోని తమ్మెర భవన్ లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న వారు దేశభక్తి నిర్వచనాన్ని మార్చేశారని అన్నారు. వీరు గాడ్సే భక్తులు అయినందువల్లే మత విశ్వాసాలను రెచ్చగొట్టి, దేశ ప్రజలను విడదీస్తూ, హిందూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు సాక్షిగా అబద్దాలను ప్రచారం చేస్తూ బాధితుల్ని నిందితులుగా మారుస్తున్నారని అన్నారు. బ్యాంకులను దివాలా తీయించి దోపిడీదారులను గుట్ట చప్పుడు కాకుండా దేశం విడిచి పారిపోయేందుకు సహకరిస్తున్నారని అన్నారు.

ఇప్పటికైనా వివేకవంతులైన సామాన్య ప్రజలు తమ నిరసన గలాన్ని వినిపిస్తూ దేశాన్ని రక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కోకన్వీనర్ సుధీర్, నాయకులు యండి యాకూబ్, చిట్యాల సువర్ణ, జున్ను రాజు, చిరంజీవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.









